WWW.KALAMNIGHA.COM

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శుక్రవారం 13 జూన్ 2025

సంపుటి: 15, సంచిక: 68, పేజీలు 8, వెల: 4.00


Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## తెలంగాణలో భారీగా ఐఏఎస్ బదిలీలు

33 మంది ఐఏఎస్, 3 ఐఎఫ్ఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు




2



## వేగవంతంగా... సహాయక చర్యలు చేపట్టాలి

ప్రమాదంపై రేవంత్ రెడ్డి విచారం

2

# కన్నీళ్లు పెట్టిన భారత్

## అహ్మదాబాద్ బోయింగ్ విమాన ప్రమాదంలో 241 మంది సజీవ దహనం

జన వాసాలతో పాటు మెడికల్ కళాశాలపై కూలిన విమానం

శిథిలాలను తొలగిస్తే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం

కుప్పకూలిన విమానంలో మృత్యుంజయుడు ఒకే ఒక్కడు

టేకాఫ్ అయిన క్షణాల్లోనే కుప్పకూలిన విమానం.. మృతుల్లో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ

మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం.. ఘటనపై ఆరా తీసిన ప్రధాని మోడీ



విమాన ప్రమాదంపై విచారణ ప్రారంభించిన దర్యాప్తు సంస్థలు



గుజరాత్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 కాసేపటికే కుప్పకూలిపోయింది. ఈ ఘటన యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది - (నిఘా న్యూస్)

2

### కుట్ర కోణం ఉంటే... ఎవ్వరినీ వదలం

విమాన దుర్ఘటన స్థలిని పరిశీలించిన కేంద్ర మంత్రులు రామ్మోహన్, అమిత్ షా



### ఒకే ఒక్కడు మృత్యుంజయుడు

అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో బతికిన 38 ఏళ్ల రమేశ్ విశ్వకుమార్



### విమాన దుర్ఘటనపై... ప్రధాని దిగ్భ్రాంతి

కేంద్రమంత్రి అమిత్ షా, రామ్మోహన్‌లతో ఆరా తక్షణం వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షించాలని ఆదేశం

### విమాన ప్రమాదంలో... గుజరాత్ మాజీ సీఎం మృతి



కూతురు కోసం లండన్ బయలేదరిన రూపానీ

అంతలోనే విమాన ప్రమాదంలో మృత్యువాత

## పిడుగుపాటుకు ఆరుగురి మృత్యు వాత



ఆదిలాబాద్ జిల్లాలో ఒకేరోజు వేరువేరు ప్రాంతాల్లో జరిగిన ఘటన

2

## గొల్ల కురుమల ఏకైక ప్రతినిధిని నేనే!

తెలంగాణలో 22 లక్షల మంది గొల్లలు, ఆరు లక్షల మంది కురుమలు ఉన్నారన్న ఎమ్మెల్యే

గొల్ల కురుమలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి

గొల్ల కురుమలు వేరు వేరు అంటున్న కురుమ సంఘం నేతలు

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య




హైదరాబాద్ జూన్ 12 (నిఘా న్యూస్)

తెలంగాణ కాంగ్రెస్‌లో గొల్ల కురుమలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో గురువారం పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో

..మిగతా 2లో



2

## మృతుల కుటుంబాలకు బాబు, లోకేశ్ సంతాపం

## జగన్ అంటే నమ్మకం... చంద్రబాబు అంటే మోసం

### పుస్తకాన్ని విడుల చేసిన వైకాపా నేత సజ్జల

### ఏడాదిలో ఒక్క హామీ అమలు చేయలేదని విమర్శ

హైదరాబాద్ జూన్ 12 (నిఘా న్యూస్)

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కావడంతో వైఎస్సార్సీపీ స్పందనగా విమర్శలతో కూడిన పుస్తకాన్ని విడుదల చేసింది. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించారు. 'జగన్ అంటే నమ్మకం - చంద్రబాబు అంటే మోసం' అనే శీర్షికతో ఈ పుస్తకం విడుదల్కెంది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజనీతో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. పుస్తకం ఆవిష్కరణ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ గత ఏడాది మూడు పార్టీల కలయికగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ, ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేకపోయారు. ప్రజల ..మిగతా 2లో




## కాళేశ్వరంలో అవినీతి తిమింగలం

### చర్చనీయాంశంగా మారిన నూనె శ్రీధర్ అరెస్టు

### ఒక్క అధికారి 200 కోట్ల అవినీతి చేశాడంటే..!

### ఇతర అధికారుల అవినీతిని ఊహించలేము

హైదరాబాద్ జూన్ 12 (నిఘా న్యూస్)

కాళేశ్వరం నిర్మాణంలో ఒక్క అధికారి రూ.200 కోట్ల అక్రమాస్తులు కూడబెట్టాడంటే ఇదంతా ఎలా జరుగుతోంది. ఇన్నాళ్లూ ఎవరికీ తెలియకుండా ఈ అక్రమ సామ్రాజ్యాన్ని ఎలా పెంచాడు. ఎందుకు ఇన్నాళ్లూ ఎవరూ అతనిపై కంప్లైంట్ ఇవ్వలేదు. అధికారుల అవినీతిపై ఈ అంశం మరోసారి చర్చకు తెరతీసింది. తెలంగాణలోని కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో జరిగిన అవినీతి ఆరోపణలతో సంబంధం ఉన్న ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నూనె శ్రీధర్‌ను ..మిగతా 2లో







## చంద్రబాబుతో సినీ పెద్దల భేటీకి కుదిరిన ముహూర్తం

### జూన్ 15గా డేట్ ఫిక్స్ చేసిన పవన్ కళ్యాణ్

అమరావతి జూన్ 12 (నిఘా న్యూస్)

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత టాలీవుడ్ పెద్దలు సీఎం చంద్రబాబును కలవకపోవడంపై పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, సినీ పరిశ్రమ అభివృద్ధి, థియేటర్ల నిర్వహణ వంటి అంశాలపై చర్చించేందుకు జూన్ 15న సాయంత్రం 4 గంటలకు సీఎం చంద్రబాబుతో సినీ ప్రముఖులు సమావేశం కానున్నారు. దాదాపు 30 మంది సినీ పెద్దలు ఈ సమావేశంలో పాల్గొననున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ..మిగతా 2లో

# కన్నీళ్లు పెట్టిన భారత్

**గాంధీనగర్ జూన్ 12 (నిఘా న్యూస్)**

మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 241మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకుంది. మేఘానిలో ఎయిర్ ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెందిలో ఒక్కరు మాత్రమే బ్రతికి బయట పడ్డట్లు సమాచారం. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి.క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్‌ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. పరిసరప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్



ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీ కొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ ల్కెనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ విమానంలోనే ఉన్నారు. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లుపేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడిరచింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడే కాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌ల్కెన్ నెంబర్ 1800 5691 444 ఏర్పాటు చేసినట్లు తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్‌ఇండియా వెబ్‌సైట్‌లో కూడా ప్రమాద వివరాలు, అప్‌డేట్లు ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్‌ను సస్పెండ్ చేశారు.

## ఒకే ఒక్కడు మృత్యుంజయుడు

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో ఒకరు బతికినట్లు తెలుస్తోంది. 38 ఏళ్ల రమేశ్ విశ్వకుమార్ అనే వ్యక్తి ప్రాణాలతో ఉన్నారు. బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్‌లో.. 11A సీటులో అతను కూర్చున్నట్లు సమాచారం. ప్రస్తుతం అతను ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విమాన ప్రమాదంలో 242 మంది మరణించినట్లు ధ్రువీకరించినా.. రమేశ్ కుమార్ మాత్రం ఆ విమానం నుంచి గాయాలతో బయటకు వచ్చినట్లు తెలుస్తోంది. ఆ మృత్యుంజయుడి వివరాలు మరిన్ని అందాల్సి ఉన్నది. విమానంలో ఉన్న ఎమర్జెన్సీ ఎగ్జిట్ నుంచి అతను దూకినట్లు భావిస్తున్నారు. ఆ మిరాకల్ ఘటనకు చెందిన ఓ వీడియో కూడా వైరల్ అవుతున్నది. అంబులెన్స్ వద్దకు రమేశ్ కుమార్ నడిచి వస్తున్న దృశ్యాలను రిలీజ్ చేశారు.

## కుట్ర కోణం ఉంటే ఎవ్వరినీ వదలం

**అహ్మదాబాద్ జూన్ 12 (నిఘా న్యూస్)**

అహ్మదాబాద్ విమాన ప్రమాదం ఘటన మహా విషాదమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మృతుల్లో చిన్నారులు సైతం ఉ న్నారన్నారు. ఈ విమాన ప్రమాద ఘటన తెలిసిన వెంటనే గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అహ్మదాబాద్ చేరుకున్నారు. అనంతరం విమాన ప్రమాద ఘనట చోటు చేసుకున్న ప్రదేశానికి ఆయన చేరుకుని ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. విమాన ప్రమాద ఘటన తీరును ఉన్నతాధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసమే తాను అహ్మదాబాద్ వచ్చినట్లు తెలిపారు. ఈ విమాన ప్రమాద ఘటన దురదృష్ట కరమని ఆయన అభివర్ణించారు. అన్ని విభాగాల సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో నిష్పాక్షికమైన సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. విమాన ప్రమాదం ఎందుకు జరిగిందో దర్యాప్తు చేస్తామన్నారు. విమాన ప్రమాద బాధ్యులను ఉపేక్షించమని కేంద్రం మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అయితే మృతుల సంఖ్యలను కనుగోనవలసి ఉందిని ఉందన్నారు. ఈ విమాన ప్రమాదంలో మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారని తెలిసి చాలా బాధగా ఉందని తెలిపారు. ఈ విమానంలో ఇతర దేశాలకు చెందిన జాతీయులు సైతం ఉ న్నారని చెప్పారు. ఈ విషాదకరమైన, భయంకరమైన సంఘటనతో తాను పూర్తిగా షాక్ అయ్యానన్నారు. తాను ఇప్పటికీ షాక్‌లోనే ఉన్నానని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ తనకు ఫోన్ చేసి సంఘటనా స్థలంలో ఉండమని కోరారని వివరించారు. ఈ సమయంలో, నేను ప్రయాణీకులు, వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించగలనన్నారు. అనేక సంస్థలు సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నాయని గుర్తు చేశారు. బాధితులకు అన్ని రకాల సహాయం అందిస్తున్నామన్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. అన్ని కోణాల్లో లోత్కెన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తాం. అధికారులతో సమావేశం అనంతరం మరిన్ని వివరాలు అందిస్తాం. విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉన్నారు. ఈ ప్రమాదానికి బాధ్యులను ఉపేక్షించం అన్నారు. మరోవైపు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అహ్మదాబాద్ చేరుకున్నారు. ఆయన సైతం సంఘటన స్థలానికి వచ్చారు. ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. సహాయక చర్యలపై ఆరా తీశారు.

## విమాన దుర్ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ జూన్ 12 (నిఘా న్యూస్)**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలింది. ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్ాంరతి వ్యక్తం చేశారు. అలాగే ప్రమాదంపై ఆరా తీశారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు. విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడిరచాయి. అటు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం మృతి

**గాంధీనగర్ జూన్ 12(నిఘా న్యూస్)**

అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మొత్తం 242 మంది మరణించారు. ఈ జాబితాలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ పౌరులు, 7 పోర్చుగీస్, ఒకరు కెనడియన్, 12 మంది విమాన సిబ్బంది ఉన్నారు. ఈ విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాని సైతం మరణించారు. మరోవైపు 50 మృతదేహాలను విమాన శకలాల నుంచి వెలికి తీశారు. సహాయక చర్యలు కొనసాగుతోన్నాయి. ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరే అన్ని విమానాలను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు ఎయిర్ పోర్టు అధికారులు ప్రకటించారు. ఇంకోవైపు ఈ విమానంలో ప్రయాణిస్తున్న గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మరణించారు. ఆయన కుమార్తె లండన్‌లో నివసిస్తుంది. ఈ నేపథ్యలంలో ఆమె వద్దకు వెళ్లేందుకు ఆయన లండన్ ప్రయాణ మయ్యారు. ఇక ఆయన భార్య అంజలి రూపానీ లండన్‌లో ఉన్నారు. ఆమెను తీసుకు వచ్చేందుకు ఆయన లండన్ పయనమైనట్లు- విజయ్ రూపానీ కుటుంబ సభ్యులు వివరించారు. ఈ విమానంలో ఆయన పేరుతో ఒక టికెట్ తొలుత నెట్టింట వైరల్‌గా మారింది. అందులో బోర్డింగ్ సమయం మధ్యాహ్నం 12.10 గంటలుగా ఉంది. ఆయన విమానం ఎక్కినట్లు నిర్ధారించే ప్యాసింజర్ జాబితాలోనూ రూపానీ పేరు ఉంది. లండన్‌లో ఉంటున్న తన కుమార్తెను చూసేందుకు విజయ్ రూపానీ ఈ విమానంలో ప్రయాణానికి బుక్ చేసుకున్నట్లు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే, ఆయన పరిస్థితి ఎలా ఉ న్నది మాత్రం ఇంకా తెలియరాలేదు. భాజపాకు చెందిన విజయ్ రామ్‌నిక్ లాల్‌భాయ్ రూపానీ 2016 నుంచి 2021 వరకు రెండు సార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కాగా చిన్న కుమారుడు పూజిత్ ఓ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు.

## మృతుల కుటుంబాలకు బాబు, లోకేశ్ సంతాపం

**అమరావతి జూన్12 (నిఘా న్యూస్)**

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమానం ప్రమాదంతో షాక్‌కు గురైనట్లు సీఎం తెలిపారు. చనిపోయిన ప్రయాణికుల, సిబ్బంది కుటుంబాలకు, స్థానిక ప్రజల్లో చనిపోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. విమాన ప్రమాదంపై మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఎయిర్ ఇండియా లండన్‌కు చెందిన బోయింగ్ డ్రీమ్ ల్కెనర్ విషాదకరమైన ప్రమాదంతో దిగ్భ్రాంతికి గురైనట్లు తెలిపారు. ఈ ఘటనపై మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 242 మందితో ప్రయాణిస్తున్న విమానం మేఘని నగర్ సమీపంలో బయలుదేరిన కొద్ది నిమిషాలకే కూలిపోయిందని తెలిపారు. ఈ ప్రమాదంలో చని పోయిన మృతుల కుటుంబాలకు తన హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేశారు. ఈ వినాశకరమైన సంఘటనలో మరణించిన వారి ఆత్మ శాంతి కోసం ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. త్వరితగతిన రక్షణ, ఉపశమనం, కారణంపై సమగ్ర దర్యాప్తును చేపట్టాలని కోరారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కేంద్రానికి మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## వేగవంతంగా సహాయక చర్యలు చేపట్టాలి

**హైదరాబాద్ జూన్ 12 (నిఘా న్యూస్)**

అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీల్కెనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## కాళేశ్వరంలో అవినీతి తిమింగలం

మొదటి పేజీ తరువాయి...

యాంటీ కరప్షన్ బ్యూరో అధికారులు అరెస్ట్ చేశారు. జూన్ 11న హైదరాబాద్ సహా 12 ప్రాంతాల్లో ఎసిబి అధికారులు నిర్వహించిన సోదాలలో శ్రీధర్‌కు చెందిన రూ.200 కోట్లకు పైగా విలువైన అక్రమ ఆస్తులను గుర్తించారు. ఈ సోదాలలో భారీగా బంగారం, నగలు, డబ్బు, 19 రెసిడెన్షియల్ ప్లాట్‌లు, హైదరాబాద్‌లోని తెల్లాపూర్‌లో విల్లా, వరంగల్, కరీంనగర్, హైదరాబాద్‌లలో మూడు ఇండివిడ్యువల్ భవనాలు, 16 ఎకరాల వ్యవసాయ భూమి, కరీంనగర్‌లోని బహుళ హోటళ్లలో వాటాల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. శ్రీధర్ తన కొడుకు పెళ్లిని థాయిలాండ్‌లో భారీ ఖర్చుతో జరిపినట్లు రిపోర్టులు వచ్చాయి. అంటే ఆదాయానికి మించి అక్రమంగా డబ్బు తెగ వస్తుండటంతో దాన్ని ఎలా ఖర్చు పెట్టాలా అని ఆలోచిస్తూ కొడుకు పెళ్లిని ఆ రేంజ్‌లో చేసినట్లు తెలుస్తోంది. శ్రీధర్‌పై అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అతని పాత్ర ఇదివరకే వివాదాస్పదంగా ఉంది. ఈ ప్రాజెక్ట్ ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ స్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌గా చెబుతున్నది. ఈ ప్రాజెక్ట్‌లో అవినీతి ఆరోపణలు 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కీలక అంశంగా మారాయి. భారత రాష్ట్ర సమితి ఈ ఆరోపణలను ఖండించినప్పటికీ, కాంగ్రెస్ ఈ ప్రాజెక్టు పూర్తిగా అవినీతి మయం అని ఆరోపిస్తూ వస్తోంది. ఈ పరిస్థితుల్లో శ్రీధర్ అరెస్ట్ ఈ కేసును మరింత సంచలనంగా మార్చింది. జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ ఈ ప్రాజెక్ట్‌లోని అవకతవకలను విచారిస్తోంది. తాజాగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ని, జూన్ 11న ఈ కమిషన్ విచారించింది. అదే రోజు ఈ అవినీతి తిమింగలం బండారం బయటపడింది.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్ బదిలీలు

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణలో పెద్ద ఎత్తున ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. 36 మంది అధికారులను బదిలీ చేస్తూ సర్కారు నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించింది. గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేశ్ కుమార్‌ను బదిలీ చేసింది. ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాశ్, ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్‌ను బదిలీ చేస్తూ ఉ త్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ కలెక్టర్‌గా హరిచందన దాసరిని నియమించింది. టీజీ ఆయిల్ ఫెడ్ ఎండీగా జే శంకరయ్య, రిజిస్ట్రేషన్స్ అండ్స్ స్టాంప్స్ స్పెషల్ సెక్రెటరీగా రాజీవ్ గాంధీ హనుమంతును నియమించింది. స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఈ నవీన్ నికోలస్, సమాచార శాఖ కమిషన్ కార్యదర్శిగా భారతి లక్‌పతి నాయక్, ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్‌గా కిల్లు శివకుమార్ నాయుడు, సాధారణ పరిపాలన విభాగం సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మి, మహిళా-శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా సృజనకు అదనపు బాధ్యతలు, నిజామాబాద్ కలెక్టర్‌గా టీ వినయ్ కృష్ణారెడ్డి, వ్యవసాయ సహకారశాఖ సంయుక్త కార్యదర్శిగా ఎల్ శివశంకర్‌ని నియమించింది. శివశంకర్‌కు విపత్తు నిర్వహణ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించింది. గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్‌కు అదనపు బాధ్యతలు ఇవ్వగా.. సిద్దిపేట కలెక్టర్‌గా కే హైమావతి, సింగరేణి డైరెక్టర్‌గా పీ గౌతమ్‌ను నియమించింది. మత్స్యశాఖ డైరెక్టర్‌గా కే నిఖిల, పర్యాటకశాఖ ఎండీగా వల్లూరి క్రాంతి, ఆరోగ్యశ్రీ హెల్త్ ట్రస్ట్ సీఈవోగా పీ ఉదయ్ కుమార్, టీజీపీఎస్సీ కార్యదర్శిగా ప్రియాంక ఆల, సంగారెడ్డి కలెక్టర్‌గా పీ ప్రావీణ్యను బదిలీ చేసింది. ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ డైరెక్టర్‌గా వాసం వెంకటేశ్వర్‌రెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరి, ఖమ్మం కలెక్టర్‌గా అనుదీప్ దురిశెట్టి, హనుమకొండ కలెక్టర్‌గా స్నేహ శబరీష్, పౌర సరఫరాలశాఖ డైరెక్టర్‌గా ముజామిల్ ఖాన్‌ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## చంద్రబాబుతో సినీ పెద్దల భేటీకి కుదిరిన ముహూర్తం

మొదటి పేజీ తరువాయి...

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టాలీవుడ్ పెద్దలు సీఎం చంద్రబాబుతో భేటీ అవ్వలేదంటూ ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తెలుగు సినీ రంగంలో ఉన్న ప్రముఖులకు ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత లేదని కీలక ప్రకటన విడుదల చేసారు. 'హరి హర వీరమల్లు' విడుదలకు ముందు థియేటర్లు బంద్ చేస్తారనే న్యూస్ బయటకు రావడంతో, రిటర్న్ గిఫ్ట్ కు థ్యాంక్స్ అంటూ పవన్ కాస్త ఘాటుగా స్పందించారు. ఈ నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రిని కలవడానికి సినీ ప్రముఖులు రెడీ అయ్యారు. సీఎం చంద్రబాబు నాయుడుతో తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సినీ ప్రముఖులు సమావేశం కానున్నారు. జూన్ 15 ఆదివారం సాయంత్రం 4 గంటలకు అపాయింట్మెంట్ ఇచ్చినట్లు సమాచారం. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఈ మీటింగ్ జరగనుంది. సినీ ఇండస్ట్రీ అభివృద్ధి, థియేటర్ల నిర్వహణ, చిత్ర పరిశ్రమలోని సమస్యలు, తాజా పరిణామాలపై ఈ భేటీలో చర్చించనున్నారు. ఇదే విషయమై సినీ ప్రముఖులంతా కలిసి రావాలని సీఎం సూచించారని తెలుస్తోంది. దాదాపు 30 మంది సినీ పెద్దలు ఈ సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంది.

## గొల్ల కురుమల ఏకైక ప్రతినిధిని నేనే!

మొదటి పేజీ తరువాయి...

ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 22 లక్షల మంది యాదవులు ఉంటే ఆరు లక్షల మంది కురుమలు ఉన్నారని, వీరందరి ఏకైక ప్రతినిధిగా రానున్న మంత్రివర్గంలో తమకు అవకాశం కల్పిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. ఇటీవల విడుదల చేసిన తెలంగాణ కాంగ్రెస్ కార్యవర్గంలో ఒక్క గొల్ల కురుమకైనా స్థానం కల్పించలేదని తమ కులస్తులు తీవ్ర అసహనానికి గురయ్యారని ఆయన టీపీసీసీ కి ఫిర్యాదు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం, రాష్ట్ర కార్యవర్గం లోను సందర్భానుసారం గొల్ల కురుమలకు పూర్తి అవకాశాలు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీలకు అణగారిన వర్గాలకు పూర్తిస్థాయి న్యాయం జరుగుతుందని ఇటీవలి మంత్రివర్గం నిరూపించిందని బీర్లా ఐలయ్య పేర్కొన్నారు. అదేవిధంగా గొల్ల కురుమలకు సైతం న్యాయం చేస్తారని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ నేతలతో పాటు నగర కురుమ యువత అధ్యక్షులు రావుల సుధాకర్ కురుమ తదితరులు పాల్గొన్నారు. కాగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గొల్ల కురుమల వ్యాఖ్యలతో పలువురు కురుమ సంఘం నేతలు విభేదించారు. కురుమలు వేరు గొల్లలు వేరని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రాజకీయ లబ్ధి కోసం గొల్ల కురుమల రాగం తీసుకోవడం పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తపరిచారు. ఇప్పటికే కురుమ సంఘం నేతలు కురుమలను రాజకీయ లబ్ధి కోసం వాడుకున్నారని నేడు అదే బాటలో ఆలేరు ఎమ్మెల్యే కురుమలకు అన్యాయం చేసేందుకు కంకణం కట్టుకున్నాడని ఆరోపించారు.

## జగన్ అంటే నమ్మకం... చంద్రబాబు అంటే మోసం

మొదటి పేజీ తరువాయి...

గొంతు వినకుండా, రాజ్యాంగాన్ని విరుద్ధంగా ఉప యోగించి పాలన చేస్తున్నారని ఆరోపించారు. అలాగే సజ్జల మాట్లాడుతూ 2019లో వైఎస్సార్సీపీ ఒంటరి గానే ఘన విజయం సాధించింది. జగన్ తొలి ఏడాది పాలనలో బంగారు భవిష్యత్తుకు బలమైన పునాదులు వేశారు. ప్రతి రంగానికి విశ్వసనీయతను అందించా రని పేర్కొన్నారు. అయితే, ఈ కూటమి ప్రభుత్వం ఐదు కోట్ల ప్రజలకు వెన్నుపోటు పొడిచింది. చంద్ర బాబు నాయుడు ఈ వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసి డర్‌గా నిలిచారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని నిర్వీర్యం చేసి, అన్ని రంగాలను ధ్వంసం చేశారని విమర్శలు గుప్పించారు. ఈ పుస్తకం ప్రజలకు నిజాలను తెలియజేయాలనే ఉద్దేశంతో విడుదల చేశామన్నారు. అందులో పేర్కొన్న అంశాలన్నీ వాస్తవ ఆధారాలపై ఆధారపడ్డాయని, ప్రజలు ఈ సమాచారాన్ని గమనించి నిశితంగా విశ్లేషించాలని వైసీపీ నేతలు కోరారు.

## పిడుగుపాటుకు ఆరుగురి మృత్యు వాత

**ఆదిలాబాద్ జూన్ 12 (నిఘా న్యూస్)**

ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు ఆరుగురు రైతలను బలితీసుకుంది. వేర్పవేరు ప్రాంతాలో పిడుగపాటు కారణంగా మొత్తం ఆరుగురు మృతి చెందారు. విత్తనాలు వేయడానికి వెళ్లిన సమయంలో పిడుగు పడడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. అకాల వర్షం ఆరుగురు రైతులను పొట్టనబెట్టుకుంది. రెండు రోజులుగా అడపాదడపా కురిసిన వర్షాలతో విత్తనాలు వేసేందుకు సిద్ధమైన రైతుల కుటుంబాల్లో విషాదం నింపింది. ఏజెన్సీలోని గాదిగూడ మండలం పిప్పిరిలో 14 మంది రైతులు వ్యవసాయ కూలీలతో కలిసి మొక్కజొన్న విత్తులు వేసే క్రమంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం వచ్చింది. వర్షం నుంచి రక్షణ కోసం పొలంలోనే ఉన్న కర్రలతో ఏర్పాటు చేసిన గుడిసెలోకి అందరు వెళ్లారు. అదే సమయంలో గుడిసెపై పిడుగు పడిరది. ఈ ఘటనలో పెందూర్ మాదర్రావు(45), సంజ(22), మంగం భీంబాయి (40), సిడాం రాంబాయి (45) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన 10 మందిని తొలుత ర%ఖు%్నరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఆ తరువాత రిమ్స్ ఆసుపత్రికి తరిలించారు. జిల్లాలోని బేల మండలంలో వేర్వేరు ప్రాంతాల్లో పడిన పిడుగుపాట్లకు ఇద్దరు మహిళలు మృతిచెందారు. సాంగిడిలో పొలం పనులు చేస్తున్న నందిని (30), సోన్కాస్‌లో పత్తి విత్తనాలు వేస్తున్న సునీ(35)పై పిడుగు పడడటంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఉదయం పొలం పనులకు వెళ్లినవాళ్లు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో కుటుంబాలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాయి. ఉట్నూర్ మండలం కుమ్మరితాండలో వ్యవసాయ పనులు చేస్తున్న ముగ్గురు రైతులు రహదారిపై వెళ్తున్న దాదాపు 15 మంది బాటసారులు. వర్షం రావడంతో పొలంలోని పశువుల పాకలోకి వెళ్లారు. ఆ సమయంలో పిడుగు పడటంతోనే కుమ్మరితాండలోని ఒకే కుటుంబానికి చెందిన రైతులు బోకన్ ధన్‌రాజ్ (27), నిర్మల (36), టోకన్ కృష్ణబాయి (30)లకు గాయాలయ్యాయి. తాంసీ మండలం బండలా నాగాపూర్లోని రామాలయంపై పిడుగు పడటంతో పైనున్న ఆలయం గోపురం స్వల్పంగా ధ్వంసమైంది.



గ్రామీణ ప్రాంతాల్లోనూ నెక్స గ్రాండ్ విటారా వాహనాలకు కొనుగోలు చేస్తున్నారని ప్రజలకు అందుబాటు ధరలోనే నాణ్యతతో కూడిన వాహనాలను నెక్ష కంపెనీ అందిస్తుందని తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తూప్రాన్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నెక్సా గ్రాండ్ విటారా అధునాతన వాహనాన్ని ఆవిష్కరించారు, అనంతరం కేక్ కట్ చేసి వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షోరూం మేనేజర్ జీకే రోశయ్య రిలేషన్షిప్ మేనేజర్ రాముని గారి తరుణ్ గౌడ్, బిజెపి నాయకులు జానకిరామ్ గౌడ్, తాటి విట్టల్, మధు, తదితరులు పాల్గొన్నారు.

– తూప్రాన్, జూన్ 12 (నిఘా న్యూస్):



నూతన విద్యా సంవత్సరం సందర్భంగా గోల్నాక తులసి రామ్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున విద్యార్థులకు ఆయన ఉచిత పుస్తకాలు,దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ అస్రా ఫాతిమా, ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి, సమన్వయకర్త ఉపాధ్యాయుడు గణేష్, ఐ ఫోకస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

– అంబర్‌పేట, జూన్ 12 (నిఘా న్యూస్):

## సూపర్ సక్కర్‌తో నల్ల చెరువులో ట్రంక్ లైన్ క్లీనింగ్



**ఉప్పల్, జూన్ 12(నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలో తొలి సారిగా సూపర్ సక్కర్ యంత్రంతో ట్రంక్ లైన్ల పూడికతీత పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. రూ.8 కోట్ల నిధులతో ఉప్పల్ నల్ల చెరువు – రాంరెడ్డినగర్ వరకు ట్రంక్ లైన్ లో వ్యర్థాల తొలగింపు పనులను చేపట్టారు. ప్రస్తుతం పనులు నల్ల చెరువు నుంచి దేవేందర్ నగర్ పూర్తయ్యాయి. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఇదే పనుల విషయమై వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డిని గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఎండి అశోక్ రెడ్డి సూపర్ సక్కర్ పని తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరమేశ్వర్ రెడ్డికి వివరించారు. సీసీ కెమెరాలతో వ్యర్థాలను స్కాన్ చేసి తొలగించే మెకానిజం ఈ యంత్రం ప్రత్యేకత అని అశోక్ రెడ్డి, ఎస్ టిపిసీ జిఎం. సుజాత తెలిపారు.

## సాయిబాబా దేవాలయంలో అన్నదానం



**అంబర్‌పేట, జూన్ 12(నిఘా న్యూస్):** గోల్నాక శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.ఖాద్రి బాద్ హ్యాపీ హోమ్స్ కు చెందిన మహదాసు రవీంద్ర, నాగలక్ష్మి సుజాత కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ అన్న ప్రసాద వితరణలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఉపాధ్యక్షుడు కలిదిండి రామరాజు, కోశాధికారి రంగంపల్లి సంతోష్ కుమార్, మేనేజర్ మేడ్చలం గోవింద్ రాజ్, రాగి నారాయణ ముదిరాజ్, అంజలి, గణేష్, విక్కీ, పురోహితులు ఓంకార్, అరవింద్ తివారి తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా డా.ఆడం రాజ్ డెక్కపాటి



**అంబర్‌పేట, జూన్ 12(నిఘా న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన డాక్టర్ ఆడం రాజ్ డెక్కపాటి గురువారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. తాను పార్టీకి చేసిన సేవలను, క్రిస్టియన్ కమ్యూనిటీకి సంబంధించి చేస్తున్న కార్యక్రమాలను గుర్తించిన పార్టీ అధిష్టానం వర్గం తనను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఆల్ ఇండియా కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గే, పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు డాక్టర్ ఆడంరాజ్ ధన్యవాదాలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు, జూన్ 12 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ కార్యక్రమం మొదటి విడతలో భాగంగా గురువారం ఇల్లందు పట్టణంలోని 24 వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ఏ ఒక్క గ్రామానికి ఇల్లులు ఇవ్వలేదని నియోజకవర్గంలో ఏ గ్రామం అభివృద్ధి చెందలేదని అన్నారు. ప్రజా పాలన రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని.ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు.

నియోజకవర్గంలో తన హయాంలోనే నిరుపేదలకు పక్కా గృహాలు మంజూరు కావడం తన చేతుల మీదిగా శంకుస్థాపనలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు ప్రక్రియ చేపట్టడం ద్వారా నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ ఫలాలు అందాయని అన్నారు. గ్రామాలలో సిసి రోడ్లు, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు అందించడం కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమవుతుందని. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. 24వార్డుల్లో పెద్దయెత్తున స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, హౌసింగ్ డీ.ఈ, ఏఈ, దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, కమిషనర్ శ్రీకాంత్, డీ.ఈ మురళీ, ఇల్లందు డీఎస్పీ చంద్రభాను, సీఐ.బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దొడ్డా డానియెల్, జనరల్ సెక్రటరీ మొహ్మద్ జాఫర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈసం లక్ష్మణ్, మాజీ మున్సిపల్



కౌన్సిలర్లు,24 వార్డులకు చెందిన వార్డు అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,పట్టణ,మండల సీనియర్ కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన వోల్వో బస్సు

**నారాయణపేట, జూన్12 (నిఘా న్యూస్):** నారాయణ పేట జిల్లా మక్తల్ మండలం బొందలకుంట గ్రామ స్టేజి వద్ద తెల్లవారు జామున 167జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుక నుండి వోల్వో బస్సు ఢీకొనడం వల్ల అందులో ఉన్న 18 మందికి గాయాలు అయినందున జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సంఘటన స్థలానికి వెళ్లి రోడ్డు ప్రమాదం జరిగిన విధానాన్ని పరిశీలించి క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు తెలిపారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వోల్వ బస్సు కర్ణాటకలోని శివమొగ్గ నుండి హైదరాబాద్ వెళ్తుండగా మక్తల్ మండలం బొందలకుంట గ్రామ స్టేజ్ దగ్గర లారీ రిపేరు నిమిత్తం ఆగి ఉన్నందున హైవే పెట్రోలింగ్ పోలీసులు లారీని గమనించి అక్కడ కోన్స్ అడ్డుగా ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. అయినా బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల వర్షం పడినందున రోడ్డు ప్రమాదం జరిగిందని తెలిపారు. జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో రివ్యూ మీటింగ్స్ నిర్వహించి ఎక్కడెక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించి అక్కడ సైన్ బోర్డ్స్ , డంబుల్ ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు, రేడియం స్టిక్కర్లు వేయించడం జరుగుతుందని, పోలీస్ శాఖ తరఫున బారి కేడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అయినా అనుకోకుండా అక్కడ కూడా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని పూర్తి స్థాయిలో నివారించడానికి తగిన చర్యలు తీసుకుంటామని ప్రధాన రహదారిపై వాహనాలు నిల్వకుండా హైవే పెట్రోలింగ్ పోలీసులు, లోకల్ పోలీసులు నిరంతరం హైవేపై పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉంటారని వాహనదారులు సాధ్యమైనంత వరకు రోడ్డు ప్రక్కల ఉన్న ఖాళీ స్థలంలో వాహనాలన్నీ నిల్వాలని కోరారు. అనుకోకుండా వాహనాల రిపేరు ఏర్పడిన రోడ్డుపై తగిన సూచికలను ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు నివారించాలని ఎస్పీ తెలిపారు. ఎస్పీతో పాటు మక్తల్ సీఐ రాంలాల్, ఎస్ ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఉన్నారు.



# విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే



### పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత, రాగిడి లక్ష్మారెడ్డి

**చిలుకానగర్, జూన్ 12 (నిఘా న్యూస్):** బడి బాటను పురస్కరించుకొని చిలుకానగర్ మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీతతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు మన దేశానికి ఎంతోమంది మేదస్సు కలిగిన మేధావులను అందించినవని, ప్రభుత్వ పాఠశాలలు విశాలమైన క్రీడా ప్రాంగణాలు కలిగి, పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయులను కలిగి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యార్థుల ఉత్తీర్ణతా శాతాన్ని మెరుగు పరుస్తున్నవని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు దేశంలో అత్యున్నత స్థాయి సర్వీస్ అయినా ఐఏఎస్, ఐపీఎస్ లను సాధించిన వారు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు.ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలల కు దీటుగా పోటీ పరీక్షలలో అర్హత పొందిన సిబ్బంది ఉన్నారన్నారు. మీరు ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో ఏకాగ్రతతో చదివి అత్యున్నత స్థానాన్ని చేరుకోవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్ధ్య కార్మికులకు.. తలనొప్పిగా మారిన శానిటేషన్ డ్రైవ్



**అంబర్‌పేట, జూన్ 12 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం గ్రేటర్ హైదరాబాద్‌లో జిహెచ్ఎంసి చేపట్టిన ముందస్తు వర్షాకాల శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ పారిశుద్ధ్య కార్మికులకు తలనొప్పిగా మారినట్లు తెలుస్తోంది. గ్రేటర్ లోని అన్ని సర్కిళ్ల పరిధిలో ఈనెల 3వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఈ ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తున్నారు. ఒక్కో డివిజన్‌లో మూడు రోజులపాటు ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వరద నీరు సాఫీగా వెళ్లేలా అడ్డంకులను తొలగించడం, పేరుకుపోయిన చెత్తాచెదారంతో పాటు పాత సామాన్లు, వ్యర్థాలను తొలగించడం తదితర పనులను చేపడుతున్నారు. కరెంటు ట్రాన్స్ ఫార్మర్ల దగ్గర చెత్త లేకుండా చూడడం రోడ్ల దగ్గర, ఫుట్ పాత్‌లపై వేసిన వ్యర్థాలను, మట్టి కుప్పలు, నిర్మాణ వ్యర్థాలను తొలగించడం చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఒక డివిజన్ లో నిర్వహించే స్పెషల్ డ్రైవ్‌లో సర్కిల్లోని మిగతా డివిజన్లలో పనిచేసి ఎస్ఎఫ్ఏలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొనాలని జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు ఆయా డివిజన్లకు వెళ్లి పనులను చేయాల్సి వస్తుంది. అయితే ఈ పరిస్థితుల్లో దూరప్రాంతాలకు వెళ్లడం పారిశుద్ధ్య కార్మికులకు ఇబ్బందిగా మారింది.

ఉదయం ఐదు గంటలకు విధులకు హాజరవుతున్న మహిళా కార్మికులు హాజర్ వేసిన తర్వాత ఇతర డివిజన్లకు వెళ్లేందుకుగాను చీపుర్లు పట్టుకొని ఆర్టీసీ బస్సుల్లో వెళ్లేందుకు బస్టాండ్ కు వెళ్తున్నారు. అయితే చీపుర్లు పట్టుకొని వస్తున్న వారిని డ్రైవర్లు బస్సులోకి అనుమతించడం లేదని తెలిసింది. దీంతో కార్మికులు డబ్బులు పెట్టి ఆటోలలో స్పెషల్ డ్రైవ్ జరిగే ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అసలే చాలీచాలని జీతాలతో ఇబ్బంది పడుతున్న కార్మికులకు ఇది అదనపు భారంగా తయారైంది. పురుషులు ద్విచక్ర వాహనాలపై వెళ్తుండగా, మహిళా కార్మికులకు తిప్పలు తప్పడం లేదు. దీంతో తమకు ఆటో చార్జీలు ఇవ్వాలంటూ మహిళా కార్మికులు తమ ఇన్చార్జి అయిన ఎస్ఎఫ్ఏ లతో గొడవలకు దిగుతున్నట్లు తెలిసింది.



అంబర్‌పేట్ సిపిఎల్ బాయ్స్ హై స్కూల్ లకోటియా ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్ పాల్గొని విద్యార్థులకు నోట్ బుక్స్, యూనిఫామ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపల్ లు మహేశ్వర్, సుశీలమ్మ, బిఆర్ఎస్ పార్టీ అంబర్ పేట డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్ షేక్ రఫిక్, సాయి, సంతోష్ చారి వినయ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

– అంబర్‌పేట్, జూన్ 12(నిఘా న్యూస్):

## మెరుగైన ప్రయాణ సౌకర్యం కల్పించాలి

### సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సుచరిత



**మేడ్చల్, జూన్ 12 (నిఘా న్యూస్):** మేడ్చల్ పరిసర ప్రాంతా ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యం కల్పించాలని సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ ఎన్.సుచరిత సూచించారు. మేడ్చల్ ఆర్టీసీ డిపోను గురువారం సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సుచరిత సందర్శించారు. ఈ సందర్భంగా డిపో ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం డిపోలోని వివిధ శాఖలను సందర్శించి తమ సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా చూడాలని సకాలంలో బస్సులను నడిపించాలని డిపో అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ జి.అపర్ణ కళ్యాణి, డిపో మేనేజర్ ఏ. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేసిన కార్పొరేటర్



**రామంతపూర్, జూలై 12 (నిఘా న్యూస్):** రామంతపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రభుత్వం అందించే పాఠ్య పుస్తకాలను రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులు అంకిత భావంతో విద్య నభ్యసించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నారని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్నాయి అన్నారు. పాఠశాల లో సమస్యలుంటే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లత, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద చెరువు సుందరీ కరణను త్వరితగతిన పూర్తి చేయాలి

### జోనల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసిన హబ్సిగూడ కార్పొరేటర్ చేతన




**ఉప్పల్, జూన్ 12 (నిఘా న్యూస్):** రామంతపూర్ పెద్ద చెరువు సుందరీ కరణ, పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన గురువారం జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ రామంతపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె కమిషనర్ కు వివరించినట్లు తెలిపారు. డివిజన్లో ఉన్న పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేసే పనులను త్వరితగతిన చేపట్టాలని కమీషనర్ కు విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ రామంతపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులను వీలైనంత త్వరలో పూర్తి చేస్తామని కార్పొరేటర్ కు హామీ ఇచ్చారు. హబ్సిగూడ డివిజన్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి పనులను చేపడతామని కార్పొరేటర్ కు జోనల్ కమిషనర్ హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

## కల్వర్ట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఉప్పల్ ఎమ్మెల్యే



**రామంతాపూర్, జూన్ 12 (నిఘా న్యూస్):** రామంతపూర్ భగాయత్ వెంకట సాయి నగర్ కాలనీ వాసులకు కాలనీలో దేవాలయానికి వివిధ కాలనీల నుండి వచ్చే భక్తులు రావడానికి వెళ్లడానికి వచ్చే మార్గం తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని కాలనీకి ఒక బాక్స్ కల్వర్టు నిర్మాణం చేయించాలని ఎమ్మెల్యే దృష్టికి సమస్యను కాలనీవాసులు వాసులు తీసుకువచ్చారు. కాలనీవాసులు సర్వ సత్తయ్య యాదవ్, ఏ.విజయేందర్ రెడ్డి గోవింద్, అశోక్, శ్రీను, నవీన్, గోపాల్, పరశురామ్, ఐలేష్ యాదవ్ తదితరులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వారు స్వయంగా జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కలిసి కాలనీవాసుల సమస్యను వివరించి 34లక్షల 50వేల రూపాయల వ్యయంతో బాక్స్ కల్వర్టు మంజూరు చేయించారు. సంవత్సరాలుగా ఇబ్బంది పెడుతున్న కాలనీవాసుల సమస్యను తీర్చినందుకు ఉప్పల్ బండారి లక్ష్మారెడ్డికి కాలనీవాసులు ఏ.విజయేందర్ రెడ్డి, సర్వ సత్తయ్య యాదవ్, గోవింద్, అశోక్, శ్రీను, నవీన్, గోపాల్, పరశురామ్, ఐలేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కు వినతి



**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 12(నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధి బాటసింగారం గ్రామంలో జాతీయ రహదారి దగ్గర బస్ స్టాప్ షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మోడపు మహేష్ గౌడ్ గ్రామస్తులతో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారి దగ్గర బస్ స్టాప్ షెల్టర్ నందున విద్యార్థులు, కాలేజీ అబ్బాయిలు అమ్మాయిలకు, గ్రామస్తులకు ఇబ్బంది ఏర్పడుతుందని ఎండకు, వానలకు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కావున దయచేసి తమరి నిధులతో బస్ స్టాప్ షెల్టర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు.

## విద్యతోనే విద్యార్థుల భవిష్యత్ కాంగ్రెస్ అల్వాల్

### ప్రెసిడెంట్ నిమ్మ అశోక్ రెడ్డి



**అల్వాల్, జూన్12 (నిఘా న్యూస్):** విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉందని కాంగ్రెస్ పార్టీల అల్వాల్ సర్కిల్ ప్రెసిడెంట్ నిమ్మ అశోక్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన ఓల్డ్ అల్వాల్‌లో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను పనికి కాకుండా బడికి పంపించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సదుపాయాలు, నాణ్యమైన విద్య లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు దుస్తులు, బుక్స్, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేస్తుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 134డివిజన్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం సునీత, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



### జిల్లా విద్యాధికారి మాధవి

**ధర్మపురి, జూన్ 12(నిఘా న్యూస్):** విద్యార్థుల సంపూర్ణ వికాసానికి,సమగ్ర అభివృద్ధి పెంపొందించుటకే ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని జిల్లా విద్యాధికారి మాధవి అన్నారు. గురువారం ధర్మారం మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్గతంగా నెలకొని ఉన్న సృజనాత్మకతను వెలికితీసి వారిని వివిధ రంగాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దే అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నారని అన్నారు. గత సంవత్సరం ధర్మారం మండలం పదవతరగతి ఫలితాల్లో, ఎఫ్.ఎల్.ఎన చాంపియన్ షిప్ పోటీల్లో అగ్రభాగాన నిలవటం ఇక్కడి ఉపాధ్యాయుల పనితీరుకు నిదర్శనం అని అన్నారు. తర్వాత ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం స్వయంగా తిని మధ్యాహ్న భోజన ఏజెన్సీల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం నిర్వహించిన పేరెంట్ టీచర్ మీటింగ్ వివరాలను సమీక్షించారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందించారు. నూతనంగా పాఠశాలల్లో చేరిన విద్యారలకు అడ్మిషన్ వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నూతన ప్రవేశాల్లో ప్రాథమిక పాఠశాల భేష్,పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో మొదటి రోజే పద్నాలుగు మంది విద్యార్థులు ప్రవేశం పొందటం పట్ల జిల్లా విద్యాధికారి మాధవి ఉపాధ్యాయ బృందాన్ని అభినందించి విద్యార్థులకు ప్రవేశ పత్రాలను స్వయంగా అందించారు.

ప్రవేటు పాఠశాలల నుండి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చి పాఠశాలలను బలోపేతం చేయడానికి ముందుకు రావటం మంచి పరిణామం అన్నారు. మండలంలోని మిగతా గ్రామాల్లో కూడా పెద్దఎత్తున ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పిస్తూ అన్ని పాఠశాలల్ని బలోపేతం చేయటానికి కంకణబద్దులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖండేరావు పరీక్షిత్ నరేందర్ రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు నూతి మల్లన్న,కాంప్లెక్ష్ రిసోర్స్ పర్సన్ ప్రేంసాగర్ ఉపాధ్యాయబృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- మదీనాగూడలో అధ్వాన్నంగా ప్రభుత్వ పాఠశాలలు
- బీజేపీ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్



**శేరిలింగంపల్లి, జూన్ 12 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జరుగుతున్న వరద భీభత్సంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మదినగూడ ప్రభుత్వ పాఠశాలలో వరద నీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారాని తెలుసుకుని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ స్థానిక నాయకులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్లు ఎన్ని సార్లు పాఠశాలను సందర్శించిన పరిష్కరం కాకపోడం సిగ్గు చేటని అన్నారు. వరద ప్రభావం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలను పట్టించు కోకపోవడం వలనే ఈ దుస్థితి నెలకొందని రాష్ట్రంలో గురువారం మొదలైన స్కూళ్లకు రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతామన్న రాష్ట్ర ప్రభుత్వం మాటలతో చెప్తుంటే దానికి భిన్నంగా మదినగూడలో డ్రైనేజీ నీళ్ల మధ్యల విద్యార్థులు గడపాల్సిన దుస్థితి వచ్చింది. ఈ సమస్య కాదు బస్తీల్లో కూడా చిన్న వర్షాలు కురిస్తే మొత్తం నీటిమయం అయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు మేలుకొని ఇలాంటి సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని అన్నారు. లేని పక్షంలో ప్రజలే మీకు బుద్ది చెపుతారు అన్ని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , బిజెపి నాయకులు సురేష్ కురుమ, కేవీ, కుమార్, శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరం

### మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గోపాల్



**బషీరాబాద్, జూన్ 12 (నిఘా న్యూస్):** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సంక్రమిస్తాయి కావున, ప్రజలు సీజనల్ వ్యాధులకు గురి కాకుండా తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలపై వివరంగా అవగాహన కల్పించాలని మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గోపాల్ వెల్లడించారు. బషీరాబాద్ మండల పరిధిలోని నవల్గా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ గోపాల్ అధ్యక్షతన ఆషాడేను పురస్కరించుకుని ఆరోగ్య కార్యకర్తలతో, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది గ్రామీణ ప్రాంతాలకు పర్యటించి వారంలో రెండు రోజులు ఫ్రైడే కార్యక్రమం నిర్వహించాలని వెల్లడించారు. అదేవిధంగా దోమకాటుకు గురి కాకుండా తీసుకోవలసిన చర్యలను అనుసరించి ప్రజలకు వివరంగా అవగాహన కల్పించాలని సూచించారు. అతిసార వ్యాధికి గురికాకుండా శ్రద్ధ వహించాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతోపాటు అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో అందుబాటులో ఉంటాయనే విషయాన్ని ప్రజలకు తెలపాలన్నారు. కిశోర బాలికలకు, గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యం అనుసరించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. యోగాసనాలు వేయడంతో ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఫీవర్ సర్వే నిర్వహించి జ్వర లక్షణాలు ఉన్న వారిని గుర్తించి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించి ప్రాథమిక దశలోనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.ఎన్ ఎలిబిజెత్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# గడువులోగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయండి

- డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసం ఉండకుంటే రద్దు చేయండి
- ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష



**పటాన్‌చెరు, జూన్ 12 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసే లక్ష్యంతో ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గ్రౌండింగ్ అయిన యూనిట్లను నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పొంది, వాటిని వినియోగించని వారి స్థానంలో అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇల్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పైన వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలలో తొలి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళను లబ్ధిదారులందరూ నిర్మించుకునేలా నిరంతరం సమీక్ష నిర్వహించాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 45 రోజుల గడువులోగా నిర్మాణం పూర్తిచేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం పూర్తయి లబ్ధిదారులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాస ఉండకుండా ఖాళీగా ఉన్న ఇళ్లను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. వీటితో పాటు నోటరీ పేరుతో లబ్ధిదారులు తమ ఇళ్ళను విక్రయించినట్లు విచారణలో తేలితే వెంటనే రద్దు చేయాలని ఆదేశించారు. స్థానిక కోట కింద మిగిలిన ఇళ్లను సైతం అర్హులైన లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అదే విధంగా నియోజకవర్గ పరిధిలో నిర్మాణ దశలో ఉన్న 5,500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రత్యేకతను పూర్తి చేయాలని. గృహ నిర్మాణ శాఖ ఎమ్ డి గౌతమ్ కు ఎమ్మెల్యే జిఎంఆర్ ఫోన్లో విజ్ఞప్తి చేశారు. వీటి నిర్మాణం పూర్తయితే నియోజకవర్గ పరిధిలోని అర్హులైన నిరుపేదలకు ఇళ్లను కేటాయించడం సాధ్యమవుతుందని తెలిపారు. కొల్లూరు, ఉస్మాన్ నగర్, అమీన్పూర్, కర్దనూర్, నాగులపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. వ్యాపార సముదాయాలోని దుకాణాలను నోటిఫికేషన్ ద్వారా మాత్రమే కేటాయించాలని సూచించారు. దళారుల ప్రమేయం లేకుండా అర్హులకు మాత్రమే వీటిని అందించాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు నరసయ్య, పీడి చలపతిరావు, డిఈ రవీందర్, ఆయా మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఫిషరీస్ చైర్మన్ ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కేపీ



**కుత్బుల్లాపూర్, జూన్ 12 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ సూరారం కట్ట మైసమ్మ దగ్గరలోని మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నే రాజు కార్యాలయంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.అంతకు ముందు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజును శాలువాతో సత్కరించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మన్నె రాజుతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి, వెంకట స్వామి, యూసుఫ్, ప్రభాకర్, పందిరి యాదగిరి, గుబ్బల లక్ష్మీ నారాయణ, చారి, మహిళా నాయకురాలు దేవి పాల్గొన్నారు.

## సాయిబాబా దేవాలయంలో ఏసీపీ పూజలు



**మేడ్చల్, జూన్ 12 (నిఘా న్యూస్):** మేడ్చల్‌లోని సాయిబాబా దేవాలయంలో మేడ్చల్ ఏసిపి శంకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధి బాలు యాదవ్ ఆహ్వానం మేరకు ఏసిపి శేఖర్ రెడ్డి పాల్గొని సాయి బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలను చేశారు. అనంతరం ఆలయంలో నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో ఏసిపి శంకర్ రెడ్డి స్వయంగా పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దాత్రిక సింహం, చంద్రశేఖర్ రెడ్డి, సాంబమూర్తి శ్రీనివాస్, సంతోష్, విటల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన నేతలు



**మేడ్చల్, జూన్ 12(నిఘా న్యూస్):** పేదవారికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ పథకం లక్ష్యమని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా గురువారం గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ గౌడవెల్లి గ్రామ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పార్టీ శ్రేణులు, లబ్దిదారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంపై ప్రజల నమ్మకం నిలబడేందుకు ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు రూ. 5 లక్షలు అందించి, స్వంత ఇల్లు నిర్మించుకునే అవకాశాన్ని కల్పించడం తమ ప్రధాన లక్ష్యం అని వజ్రేష్ యాదవ్ అన్నారు. లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా అధికారులు సహకరించాలని అధికారులకు ఆయన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నర్సింహులు యాదవ్, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, గౌడవల్లి గ్రామ మాజీ మేడ్చల్ మండల పార్టీ అధ్యక్షుడు రమణ రెడ్డి, మాజీ సర్పంచ్ గౌడవల్లి, తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం అధికార ప్రతినిధి గరిసెల సురేందర్ ముదిరాజ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు రవి ముదిరాజ్, మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు యూనిఫామ్‌ల పంపిణి




**మల్కాజిగిరి, జూన్ 12 (నిఘా న్యూస్):** విద్యాసంవత్సరం ప్రారంభం కావడంతో గురువారం మల్కాజిగిరి జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన పుస్తకాలు యూనిఫామ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లి, తండ్రులను, గురువులను గౌరవిస్తూ మంచి దారిలో నడవాలని సూచించారు. పేద,మధ్య తరగతి వారికి పుస్తకాలు, యూనిఫామ్ కొనడానికి ప్రైవేట్ స్కూలలో ఇబ్బంది పడుతుంటే, ప్రభుత్వ పాఠశాలలో అన్ని సదుపాయాలు ఉచితంగా అందజేస్తున్నారని, విద్యార్థులు బాగా చదువు కోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫైడ్ టీచర్స్ వుంటారని తద్వారా నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ మిస్ సరస్వతి, హెడ్ మాస్టర్ వెంకటరమణ, టీచర్లు పాల్గొన్నారు.

## విమాన ప్రమాదంపై మాజీ ఎంపీ నామ తీవ్ర విచారం



**ఖమ్మం, జూన్ 12(నిఘా న్యూస్):** గుజరాత్ రాష్ట్ర రాజధాని అహ్మదాబాద్ వద్ద గురువారం లండన్ వెళ్తున్న విమానం ఘోర ప్రమాదానికి గురి కావడం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. టేకాఫ్ సమయంలో విమానాశ్రయానికి సమీపాన ఉన్న మెడికల్ కాలేజీ భవనం పైన అది కూలడంతో పలువురు ప్రయాణీకులు, మెడికల్ విద్యార్థులు కూడా ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని నామ పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని కేంద్రాన్ని, గుజరాత్ ప్రభుత్వాన్ని ఆయన కోరారు. మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యానివ్వాలని నామ భగవంతున్ని ప్రార్థించారు.

## రహదారి మరమ్మత్తులు సొసైటీ వైస్ చైర్మన్



**బషీరాబాద్, జూన్ 12 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడడం వలన ప్రజలు ఇబ్బందులకు గురయ్యేవారు. విషయం తెలుసుకున్న సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి సహకారంతో రహదారిని మరమ్మత్తులు చేయించారు. తద్వారా ప్రజలకు ఇబ్బందులు తొలగిపోయాయి. దీంతో మండల పరిధిలోని ప్రజలు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్‌కు, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## రైతులకు చెక్కులు అందించిన సబ్ కలెక్టర్



**తాండూరు, జూన్ 12 (నిఘా న్యూస్):** కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామంలోని పట్టా భూములలో ఉన్న బోర్ బావులు, ఇండ్లు, చెట్లు ఉన్న రైతులకు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ సబ్ కలెక్టర్ కార్యాలయం తాండూరు డివిజన్లో చెక్కులను పంపిణీ చేశారు.

## బనగానపల్లెలో టిడిపి సంబరాలు



**కొలిమిగుండ్ల, జూన్ 12 (నిఘా న్యూస్):** బనగానపల్లె పట్టణంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా గురువారం నాడు టిడిపి నాయకులు కార్యకర్తలను మధ్యన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని బీసీ ఇందిరమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కల నిజం చేస్తాం

- గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే లక్ష్యం
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో దగాపడ్డ నిరుపేదలు
- సొంతింటి నిర్మాణానికి పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**పెబ్బేరు, జూన్ 12 (నిఘా న్యూస్):** నాడైనా నేడైనా ఏనాడైనా పేదోడి సొంతింటి కల నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఇళ్లు లేని పేదలకు అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని సహారా ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో హౌసింగ్ పీడీ వీటోబా, అదనపు కలెక్టర్ యాదయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి స్థానిక నాయకులతో కలిసి, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కల ఊహగానే మిగలకుండా అర్హులైన ప్రతీ కుటుంబానికి పక్కా ఇంటి నిర్మాణం చేపట్టాలని బాధ్యతగా భావించిన సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో మన వనపర్తి నియోజకవర్గంలో 3,500 ఇళ్లకుగాను మొదటి దశలో 770ఇళ్లు, రెండో దశలో 2,730ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల చొప్పున 3,500ఇళ్లకు రూ.175కోట్లు వెచ్చిస్తున్నామని.. మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు 45రోజుల్లో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. ప్రత్యేకంగా పెబ్బేరు మండలానికి 564ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగిందని, పేదోడి సొంత ఇంటి నిర్మాణానికి పట్టాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా పంపిణీ చేస్తామని అదేవిధంగా స్టీలు సిమెంట్ సైతం తక్కువ ధరలకే అందించేలా చర్యలు చేపడతామని ప్రభుత్వ పథకాలలో ఎవరైనా భైరవకారులు అధికారులు ప్రజాప్రతినిధులు పైసలు వసూలు చేసినట్లయితే తమ దృష్టికి తీసుకు రావాలని ఎమ్మెల్యే లబ్ధిదారు సూచించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే ప్రతి ఒక్కరిని మీరు గెలిపించి సహకరించాలన్నారు.ఇతర పార్టీలను గెలిపిస్తే అభివృద్ధికి ఆటంకాలుగా మారుతారని ఆయన అన్నారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న నియోజకవర్గాలకు అదనంగా మరికొన్ని ఇందిరమ్మ ఇండ్లు కేటాయించే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని,త్వరలోనే మరి కొన్ని ఇండ్లు అదనంగా తీసుకొచ్చి అర్హులైన పేదలకు కానుకగా అందిస్తామని అన్నారు. ప్రభుత్వ విధివిధానాలను అనుసరించి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.అనంతరం హౌసింగ్ ఫీడింగ్ వీటోబా,అదనపు కలెక్టర్ యాదయ్య మాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటి కల సార్థకమవుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకాగా ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో అదనంగా 600 ఇళ్లు ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో నిర్మించిన నమూనా ఇంటిని లబ్ధిదారులు చూసేందుకు బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం లబ్ధిదారులకు కేవలం రవాణా ఖర్చుతో ఉచితంగా ఇసుక పంపిణీ చేస్తోందని, నాలుగు విడతల్లో రూ.ఐదు లక్షలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో తహసిల్దార్ మురళి గౌడ్,ఎంపీడీవో రవీందర్, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, కాంగ్రెస్ నాయకులు రంగాపురం బి.రాంచంద్రారెడ్డి, సురేందర్ గౌడ్,యుగంధర్ రెడ్డి, గంధం రంజిత్ కుమార్,గంధం రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ అక్కమ్మ, వెంకటరమణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్, బాపనపల్లి రమేష్ ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వర్ రెడ్డి



**కొలిమిగుండ్ల, జూన్ 12 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సూచన మేరకు మండల టిడిపి అధ్యక్షుడు మూలె రామేశ్వర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా కొలిమిగుండ్ల టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తల మధ్యన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గత వైసిపి ప్రభుత్వాన్ని పారద్రోలి ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధికారాన్ని కట్టబెట్టారు. కొలిమిగుండ్ల మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్ని విధాలుగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కోటపాడు ఎం.వి.శివరామిరెడ్డి, అంబటి జయలక్ష్మి రెడ్డి, టిడిపి మహిళా నాయకురాలు రమణమ్మ, చంద్రశేఖర్ రెడ్డి, గొంగటి నారాయణరెడ్డి, నరసింహారెడ్డి, చల్లా పుల్లయ్య, టైలర్ రాముడు, రవికుమార్ ఇంకా తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సును తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**మేడ్చల్, జూన్ 12(నిఘా న్యూస్):** మేడ్చల్ మండలంలోని శ్రీ రంగవరం, అత్వెల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులనుమేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల నుండి తీసుకున్న దరఖాస్తులను పరిశీలించారు. రైతులు తమ భూమి విషయాలలో ఏవైనా సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులలో పరిష్కరించుకోవచ్చునని అన్నారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ సునీల్ కుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయసు పెంచొద్దు

### ఎమ్మెల్సీ కోదండరాంకు వినతి పత్రాన్ని అందించిన ఐకాస ప్రతినిధులు



రాజేంద్రనగర్, జూన్ 12(నిఘా న్యూస్): ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయసు పెంచవద్దని వ్యవసాయ, ఉద్యాన,పశు వైద్య ఐకాస ప్రతినిధులు అన్నారు. గురువారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీ ఫౌండేషన్ కార్యక్రమానికి ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా విచ్చేసారు.ఈ సందర్భంగా ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐకాస ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ట్రెడిషనల్ వర్సిటీల్లో (ఉస్మానియా, కాకతీయ) ప్రొఫెసర్ల విరమణ వయసును పెంచుతూ నిర్ణయం తీసుకుందని,కానీ టెక్నికల్ వర్సిటీ లైన అగ్రికల్చరల్, హార్టికల్చరల్, వెటర్నరీ వర్సిటీలకు ఈ జీవో వర్తించదంటు ఉన్నత విద్యశాఖ స్పష్టం చేసిందన్నారు.ఈ అంశాన్ని మేము కూడా స్వాగతించామని ఎందుకంటే అన్ని ట్రెడిషనల్ యూనివర్సిటీలో ఉన్న ప్రొఫెసర్ల సంఖ్య కంటే ఒక్క అగ్రికల్చర్ వర్సిటీలోనే దాదాపు 150 కి పైగా మంది ప్రొఫెసర్ల ఉన్నారన్నారు.ఈ సంఖ్య దాదాపు పది ట్రెడిషనల్ యూనివర్సిటీలలో ఉన్న ప్రొఫెసర్ల సంఖ్యకు సమానం అన్నారు.దీనిని బట్టి చూస్తే ఇక్కడ ప్రొఫెసర్ల సంఖ్య విద్యార్థుల నిష్పత్తితో పోల్చుకుంటే ఎక్కువగానే ఉందని అందువలన ఇక్కడ ప్రొఫెసర్ల వయోపరిమితి పెంచే అవసరం లేదని ప్రభుత్వం గతంలోనే స్పష్టం చేసిందని గుర్తు చేసారు. అయినా కొందరు ప్రొఫెసర్లు ప్రతినెల ఎవరు రిటైర్ అయితే వారు ఈ అంశాన్ని లేవనెత్తుకొని పార్టీల వెంట అలాగే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ వినతి పత్రాలు ఇచ్చుకుంటూ ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. వర్సిటీలో పని చేసిన అనుభవంతో పాటు,ప్రస్తుతం ప్రభుత్వంలో ఎమ్మెల్సీ హోదాలో ఉన్నారు, కాబట్టి మీరు మా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, ఈ మూడు వర్సిటీల్లో నోటిఫికేషన్లను వేయాలంటే ప్రొఫెసర్ల వయోపరిమితి పెంచకుండా ప్రభుత్వం దృష్టికి మా సమస్యను తీసుకెళ్లి మాకు న్యాయం చేస్తారని విజ్ఞప్తి చేసారు. వినతి పత్రం అందించిన వారిలో,కాటం శ్రీధర్,రాజ్ కుమార్ నాయక్,కవిరాజు, శంకర్ నాయక్, లోకేష్,రాజేష్ లు ఉన్నారు.

## మనోహరాబాద్‌లో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్



**మనోహరాబాద్, జూన్ 12 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కేంద్రంలోని ఐటిసి కంపెనీలో వనం మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఇండస్ట్రీ వారి ఆహ్వానం మేరకు కంపెనీలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ కలియ తిరిగి పరిశీలించారు. ఇందులో ఇండస్ట్రీ యజమానులు, ఫారెస్ట్ ఆఫీసర్స్, వివిధ శాఖల అధికారులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 37 లక్షల మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఇప్పటికే వివిధ శాఖలకు కావలసిన మొక్కలను నర్సరీల ద్వారా పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఇందులో భాగంగా ఐటీసీ కంపెనీలో భారీ మొత్తంలో మొక్కలను యాజమాన్యం, ఫారెస్ట్ అధికారులతో కలిసి నాటడం జరిగిందన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లిస్టును పంచాయతీ కార్యాలయాల్లో అంటించాలి

### సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి ఆనందరావు



**బోనకల్, జూన్ 12 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని పూర్తి చేయాలనుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లిస్టులను గ్రామపంచాయతీ కార్యాలయాల్లో అంటించాలని సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అధికారులను కోరారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపికను రహస్యంగా చేయాల్సిన అవసరం ఏందన్నారు.ఎవరైతే నిజమైన అర్హత కలిగి ఉన్నారో వారిని అధికారులు లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లయితే వారి జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయాలలో అంటించాల్సిన అవసరం ఉందన్నారు. అలా అంటించడం వలన మొదటి లిస్టులో ఎవరికి ఇల్లు రెండవ లిస్టులో ఎవరికి వస్తుందో అసలు వస్తుందో రాదో అనే విషయాలు తేటతెల్లమవుతాయన్నారు. ఉపముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించే ఈ నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు దక్కాల్సిందేనన్నారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని మరలా దాన్ని వాయిదా వేయటంలో ఆంతర్యమేంటో తెలియ చెప్పాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉందన్నారు. పది సంవత్సరాల కాలంలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసీఆర్ దేని అన్నారు. కెసిఆర్ తెచ్చిన అప్పుల కారణంగా రాష్ట్రంలో కొంత లోటు బడ్జెట్ ఉన్న మాట వాస్తవమేనని ఆ సాకుతో సంక్షేమ పథకాలు అమలు చేయటంలో ఆలస్యం వహించడం తగదు అన్నారు.మండలంలో నిర్మించ దలచిన ఇందిరా డెయిరీ, ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్ ఎప్పుడు నిర్మిస్తారో తెలియ చెప్పాలన్నారు. రాష్ట్రానికి కనీసం 1000 కోట్లు కూడా కేటాయించని కేంద్ర ప్రభుత్వం గురించి మాట్లాడుకోవడం సమయం వృధా అన్నారు. బిజెపి నాయకులకు తెలంగాణ రాష్ట్ర మీద ఆవగింజంతైన ప్రేమ లేదన్నారు. వారికి చీము నెత్తురు ఉంటే మోడీ దగ్గరకు వెళ్లి తెలంగాణ రాష్ట్రానికి పదివేల కోట్ల రూపాయలకు తగ్గకుండా నిధులు తీసుకురావాలన్నారు. బ్రాహ్మణపల్లి గ్రామం నుండి రాపల్లికి మధ్యలో రోడ్డు కొరకు రెండు గ్రామాల ప్రజలు గత దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న కొత్త కొత్త రోడ్లకు శంకుస్థాపనలు చేస్తున్నారు కానీ ఆ రెండు గ్రామాలను కలిపే రోడ్డు మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకుల సీత కన్ను కారణంగా ముందుకు సాగటం లేదన్నారు. మండలంలోని ప్రజల ఎదుర్కొనే సమస్యలపై రాబోయే రోజుల్లో సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. బుధవారం జరిగిన 17వ మండల మహాసభలో ఆయనను తిరిగి మూడోసారి మండల కార్యదర్శిగా ఎన్నుకున్న సిపిఐ సభ్యులకు, జిల్లా రాష్ట్ర నాయకత్వానికి ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి జెక్కుల రామారావు, మండల కౌన్సిల్ సభ్యులు కొంగర భాస్కరరావు, గుంపుల జయరాజు తదితరులు ఉన్నారు.

## మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ ఫోటో ఎగ్జిబిషన్

### హాజరైన ఎంపీ డీకే అరుణ




**వరంగల్, జూన్ 12 (నిఘా న్యూస్):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల విజయవంతమైన పాలనను పురస్కరించుకొని, భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఫోటో ప్రదర్శన, ప్రెస్ మీట్ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ హాజరైనారు. మోదీ పాలనలో దేశంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ఈ ప్రదర్శన ఉపయోగపడుతుందన్నారు.బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.పెసరు విజయచందర్ రెడ్డి మాజీ ఎంపీ సీతారాం నాయక్ మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ రావు రాష్ట్ర నాయకులు రావుల కిషన్ కోమల కందకట్ల సత్యనారాయణ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యా వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్న అధికారులు

### ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్



**రాజేంద్రనగర్, జూన్ 12(నిఘా న్యూస్):** విద్యను వ్యాపారం చేస్తున్న స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే.వై.ప్రణయ్ డిమాండ్ చేసారు. ఈ మేరకు శంషాబాద్ మండల ఎమ్ఈఓ కార్యాలయం ఇంచార్జ్ మజర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది సమాజ ఆధార స్తంభం, మానవ జీవనంలో పురోగతికి మూలం, అయితే,నీటిమీద నడిచే నీటి బుడగలా, కొన్ని విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి,దాని పవిత్రతను కాలుష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ రోజుల్లో అనేక ప్రైవేట్ స్కూల్స్, విద్యను లాభసాటి సాధనంగా మార్చి, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నాయని అన్నారు. ఇటువంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫాం, బుక్స్ పంపిణీ




**ఆలేరు, జూన్ 12 (నిఘా న్యూస్):** ఆలేరు మండలం మండల కేంద్రంలోని కొల్లూరు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో జయశంకర్ బడిబాట కార్యక్రమం ఏర్పాటు చేసి స్కూలు ప్రారంభించి, ప్రాథమిక పాఠశాలక ప్రధానోపాధ్యాయులు రవి కిరణ్ విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి శ్రీనివాస్ బూషాపాక రాములు కొరుటూరి సత్యనారాయణ ప్రాథమిక పాఠశాల అంగన్వాడి టీచర్లు జనగాం సుధా కోటగిరి భాగ్యలక్ష్మి ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పారినంది భాస్కర్, మాజీ ఎంపీటీసీ అంబాల శ్రీనివాస్ గౌడ్, పిల్లల మరి శంకరయ్య గాజుల ఆంజనేయులు కొంతం సిద్ధార్థ కోటగిరి శంకరయ్య, దుప్పటి కవిత విబికేలు రజిత పావని విద్యా కమిటీ సభ్యులు గాజుల కళ్యాణి సీత సుమలత ఎన్ ఎస్ సి ఐ నాయకులు కోటగిరి చందు ఎండి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి కల్పిస్తున్న సెట్విన్ శిక్షణ కేంద్రం

### కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



**సీతాఫల్‌మండి, జూన్ 12 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్ చేపట్టిన చర్యలు ప్రశంసనీయమని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సితాఫలమండీ లోని సెట్విన్ కేంద్రాన్ని మల్లయ్య యాదవ్ గురువారం సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం లోనే సికింద్రాబాద్ సెట్విన్ రోల్ మోడల్‌గా ఉందని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మారావు మాట్లాడుతూ సితాఫలమండీలోని అంబేద్కర్ కూడలిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని, హరిత వనంతో సుందరంగా తీర్చి దిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే సితాఫలమండీ అంబేద్కర్ కూడలి సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ. ఇంజినీరింగ్ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధ విద్యతోనే బాల కార్మిక వ్యవస్థను రూపు మాపగలం

**శామీర్‌పేట, జూన్ 12 (నిఘా న్యూస్):** బాలల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు సమాజంపై ఉన్నదని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ,కల్లూరు ధర్మేంద్ర బాలసంఘం కన్వీనర్ షేక్ మహమూద్‌లు తెలిపారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకుని బాలసంఘం ఏఐవైఎఫ్ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో హిమాయత్ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం భావి భారత పౌరులు ఉండాల్సింది పనిలో కాదు బడిలో అనే నినాదంతో చిన్నారులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర, బాలసంఘం కన్వీనర్ షేక్ మహమూద్‌లు మాట్లాడుతూ మన దేశంలో 14 సంవత్సరాల లోపు బాల బాలికలతో ఎలాంటి పనులు చేయకూడదని బాల కార్మిక వ్యతిరేక చట్టాన్ని 1986లో దేశంలో తీసుకురావడం జరిగిందన్నారు. వారిని నిర్బంధంగా బడిలో చేర్పించాలని నిర్బంధ విద్య ప్రవేశపెట్టడం, బాలల పోషణకు, వారి మానసిక, శారీరక పెరుగుదలకు ఉపయోగపడే ఆహారాన్ని అందించడం లాంటి చర్యలు చేపట్టడం, వారు చేస్తున్న సంస్థల్లో యజమానుల నుండి పెనాల్టీ రూపంలో వసూలు చేసి బాల కార్మికుల ఆర్థిక పరిస్థితి మెరుగు పరుచుటకు అందించాలని చట్టంలో పేర్కొనటం జరిగిందన్నారు. రెవెన్యూ, కార్మిక శాఖలు పర్యవేక్షిస్తూ బాల కార్మిక కుటుంబాలలో అవేర్నెస్ తీసుకొస్తూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పనిచేయాలని వారు డిమాండ్ చేశారు. బాలల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు సమాజంపై ఉన్నదని వారు అన్నారు. బాలలకు జీవించే హక్కు, విద్యాహక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపై హక్కులు ఉన్నాయని అన్నారు. సామాజిక పరిస్థితులపై మాతృమూర్తులు అవగాహన పెంపొందించుకుని బిడ్డలను సరైన రీతిలో పెంచినప్పుడే శక్తివంతులైన పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. ఏ సమాజమైతే మానవ హక్కుల్లో భాగంగా బాలల హక్కులకు భద్రత కల్పిస్తుందో ఆ సమాజమే ఉన్నత సమాజమని వారు ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ మండల విద్యాశాకాదికారి సుమన్ మాట్లాడుతూ బాల కార్మికులు పేదరికం వల్ల పిల్లలు తమ మనుగడ కోసమే కాకుండా తమ కుటుంబ అవసరాల కోసం పనిచేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇందుకు మూల్యంగా వారి శారీరక, మానసిక పెరుగుదల సక్రమంగా ఉండదన్నారు. వారిలో సహజంగా ఉన్న నైపుణ్యాలు, సామర్థ్యాలు నశిస్తాయని. తల్లితండ్రులు యజమానుల దగ్గర తీసుకున్న అప్పు కోసం పిల్లలని తాకట్టు పెట్టుట వలన వారితో వెట్టిచాకిరీ చేయిస్తున్నారన్నారు. అదే విధంగా పెద్దలు చేయాల్సిన పనుల్లో పిల్లలకు తక్కువ వేతనం వెచ్చించి పని చేయించుకోవచ్చుని వారిని నియమించు కుంటారని, పిల్లలను పనిలో పెట్టుకోవడాన్ని సమాజం వ్యతిరేకించిన నాడే దీనికి పరిష్కార మార్గం దొరుకుతుందని వారు అన్నారు. బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా పౌరులంతా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి, కిషోర్ ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీఖాన్, సాయి భగత్, వంశీ, భరత్ పాల్గొన్నారు.




# మంత్రి పొంగులేటి హయంలో పాలేరు సమగ్రాభివృద్ధి



సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి

**తిరుమలాయపాలెం, జూన్ 12(నిఘా న్యూస్):** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హయంలో పాలేరు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ గురువారం జరిగింది. 137 మందికి సుమారు రూ. 45లక్షలు విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరిచేర్చిందని పేర్కొన్నారు. అలాగే మంత్రి పొంగులేటి కూడా పాలేరు నియోజకవర్గ ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను సమకూరుస్తున్నారన్నారు. విద్య, వైద్యం, రోడ్లు, విద్యుత్, తాగునీరు, సాగునీరు ఇలా వేటికి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడంలో ముందున్నారని తెలిపారు. తిరుమలాయపాలెం మండలానికి 50పడకల ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ఐటీఐ కళాశాల కూడా మంజూరైందని పేర్కొన్నారు. త్వరలోనే వీటి నిర్మాణం పూర్తిఅయ్యి మండల ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడా మంగీలాల్, రామసహాయం అరవింద్ రెడ్డి, జడల నగేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రాం రెడ్డి, తాటికొండ కిరణ్, లింగన్న, తవడబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ భవనం వేలాన్ని విరమించు కోవాలి

### ఎమ్మెల్యే తలసానికి ఎస్సార్ నగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి





**సికింద్రాబాద్, జూన్ 12 (నిఘా న్యూస్):** కమ్యూనిటీ భవనాన్ని వేలం వేయడం వెంటనే నిలిపివేయాలని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వెస్ట్ మారేడ్పల్లి కార్యాలయంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మాట్లాడుతూ అమీర్ పేట డివిజన్‌లోని ఎస్ఆర్ నగర్‌లో గల పలు కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, స్థానిక ప్రజల ఆధ్వర్యంలో పలు అంశాలను దృష్టిలో పెట్టుకొని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ ఆర్ నగర్ నగర్ లో నిర్మించిన కమిటీ హాల్ భవనాన్ని వేలంద్వారా విక్రయించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాన్ని అడ్డుకోవాలని కోరుతూ అదెక్రమంలో స్థానిక ప్రజలు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు వినతిపత్రాన్ని అందజేశారు. సుమారు 13 కోట్ల రూపాయల వ్యయంతో 2,606 గజాల విస్తీర్ణంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఫంక్షన్ హాల్, డైనింగ్ హాల్, పార్కింగ్‌తో కూడిన కమిటీ హాల్ నిర్మాణం చేపట్టిందని వివరించారు. ఇందులో దాదాపు 80 శాతం మేర పనులు జరిగాయని, మిగిలిన పనులను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోగా విక్రయించాలని చూడటం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే విధంగా పని చేయాలి తప్ప నష్టం కలిగించేలా వ్యవహరించడం తగదన్నారు. ఈ కమిటీ హాల్ అందుబాటులోకి వస్తే వేలాది మంది ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కమిటీ హాల్ వేలం నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించు కోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కమిటీ హాల్ వేలం జరగకుండా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని తనను కలిసిన పలు కాలనీల అసోసియేషన్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఎస్ ఆర్ నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఇంద్రారెడ్డి, గౌతమ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం: డా.పద్మావతి





**ఖమ్మం, జూన్ 12 (నిఘా న్యూస్):** నేటి సమాజంలో స్త్రీ పురుషులు అనే బేధం లేకుండా మత్తు పదార్థాలకు అలవాటు పడి ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారని అటువంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మానవ సమాజం సంపూర్ణంగా జీవించాలంటే యోగ ఒక్కటే సరైన మార్గం అని యోగ ప్రతిఒక్కరూ విధిగా చేయాలని తెలియజేస్తూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా గురువారం పెవిలియన్ గ్రౌండ్ లో ఆయుష్ ఆధ్వర్యంలో యోగా అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ కె.పద్మావతి ఆధ్వర్యంలో యోగా నిపుణురాలు సంధ్యారాణిచే పెవిలియన్ గ్రౌండ్ లోని నడక సాధకులతో నేటి జబ్బులు వాని పరిష్కార మార్గ ఆసనాలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని ఎలా పెంపొందించు కోవచ్చునో డాక్టర్ పద్మావతి అవగాహన కల్పించి వారి అనుమానాలను నివృత్తి చేశారు. గురువారం జరిగిన యోగ అవగాహన కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, పెవిలియన్ గ్రౌండ్ నడక సాధకులు రామనాథం, రాకం శ్యామ్ బాబు,విజయ్ కుమార్, మందా వెంకటేశ్వర్లు, మంద సుశీల, చంద్రశేఖర్, వెంకట్, భాస్కర్, రమా శేఖరం, పద్మ, సబితలు పాల్గొన్నారు.

## వీధి సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని.. పరామర్శించిన ఎస్సీ కమిషన్ చైర్మన్





**గొల్లలమామిడాడ, జూన్ 12 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ తూర్పు గోదావరి జిల్లా గొల్లల మామిడాడ గ్రామానికి విచ్చేసారు. ఎమ్మెల్సీ అనంతబాబు చేత హత్యకు గురైన వీధి సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులను ఆయన పరామర్శించారు. బాధిత కుటుంబానికి న్యాయం అందించేందుకు అన్ని రకాల సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డా.పిట్ట వరప్రసాద్ కూడా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దళితులపై జరిగే అఘాయిత్యాలను భరించబోమని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, మానవ హక్కుల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## జంతు కళేబరాలను అడ్డుకున్నందుకు కేసులు

### ఒక వర్గం మెప్పుకోసం అమాయకులను టార్గెట్ చేస్తున్న పోలీసులు

### ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి




**మహేశ్వరం, జూన్ 22 (నిఘా న్యూస్):** అమాయకమైన హిందువులను టార్గెట్ చేస్తూ అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని చేవెళ్ల ఎంపీ కుండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని లక్ష్మీగూడా ప్రాంతంలో బక్రీద్ మరుసటి రోజు ఆదివారం రాత్రి సమయంలో కళేబరాలు తరలిస్తున్న డీసీఎంను అడ్డుకున్న ఘటన గురించి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఒక వర్గం మెప్పుకోసం రాజేంద్రనగర్ మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన అమాయకమైన హిందువులను టార్గెట్ చేస్తూ అక్రమ కేసులు పెట్టి వారిని చంచల్‌గూడ జైలుకు పంపచారన్నారు. రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, చంచల్‌గూడ జైల్లో ఉన్న హిందూ సోదరులను కలసి ప్రమర్శించామన్నారు. వారి స్థితిగతులను స్వయంగా తెలుసుకుని వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చామన్నారు. అమాయకులైన హిందువులపై అక్రమ కేసులు పెడితే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది కరుణ సాగర్, వివిధ కేటగిరీలకు సంబంధించిన నాయకులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ ముందస్తు నిర్ధారణకు స్వీయ పరీక్ష తప్పనిసరి

- పోలీస్, మున్సిపల్ సిబ్బందికి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, జూన్ 12 (నిఘా న్యూస్):** మహిళలు స్వీయ పరీక్ష ద్వారా రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించవచ్చని, తద్వారా ప్రాణాపాయ ముప్పు తగ్గించవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సనా చారిటబుల్ ట్రస్ట్, ఎం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్, హైదరాబాద్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్, మున్సిపల్ మహిళా సిబ్బందికి నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. మహిళలు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే ప్రాణాపాయం ముప్పు తగ్గించవచ్చని, అందువల్ల మహిళలు స్వీయ పరీక్ష చేసుకోవాలని తెలిపారు. అనుమానం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గురువారం నిర్వహించిన సభ ద్వారా ఈ విషయం పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా కూడా ఉచిత వైద్య పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ చేస్తున్నామని, మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తోటి మహిళలకు కూడా క్యాన్సర్ స్వీయ పరీక్ష పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ సనా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరాల్లో క్యాన్సర్ లక్షణాలు గుర్తిస్తే వ్యాధి నిర్ధారించేందుకు మొబైల్ బస్ కూడా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఆధునిక సాంకేతికతతో ఏర్పాటు చేసిన ఈ మొబైల్ బస్సులోని పరికరాల ద్వారా క్యాన్సర్ వ్యాధిని సత్వరమే గుర్తించవచ్చని తెలిపారు. పోలీస్ సిబ్బంది ఉద్యోగ విధుల్లో నిమగ్నమై ఉంటారని, వారి ఆరోగ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ఈ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్‌పేయి మాట్లాడుతూ 800 మంది మున్సిపల్ కార్మికులతో పాటు సుమారు 1,500 మంది మహిళా సిబ్బందికి వివిధ రకాల క్యాంపుల ద్వారా ఆరోగ్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. ఎక్కడ క్యాంపు ఏర్పాటు చేసినా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సనా ఛారిటబుల్ ట్రస్ట్ స్థాపకులు సురభి సత్తయ్య, కోఆర్డినేటర్ సురభి నరసమ్మ, ఎం.ఎన్.జె వైద్యులు డాక్టర్ ప్రణయ్, డాక్టర్ సుస్మితరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మణికొండలో రెవెన్యూ సదస్సు

## ప్రభుత్వ స్థలాల రక్షణకు కఠిన చర్యలు



**రాజేంద్రనగర్, జూన్ 12(నిఘా న్యూస్):** మణికొండ మున్సిపాలిటీ మణికొండ మర్రిచెట్టు వద్ద రెవిన్యూ అధికారులు, రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో అన్యాక్రాంతమైన ప్రభుత్వ స్థలాలను కాపాడడం ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలకు ప్రహరీ గోడ నిర్మించడం, ఎవరైనా రైతులు భూములు ఉంటే వారికి భూ భారతిలో చేర్చి సాగు చేసే రైతులకు రైతు భరోసా వంటి కార్యక్రమాలు వచ్చే విధంగా చూస్తామని ఎమ్మార్వో అన్నారు. మణికొండలో తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని సందర్శించచారు. మున్సిపల్ అధికారుల సహకారంతో, క్రీడా ప్రాంగణంలో అన్ని మౌలిక వసతులు కల్పించి పూర్తిస్థాయిలో అందుబాటులో తెచ్చే విధంగా రెవెన్యూ యంత్రాంగం సహకరిస్తుందని హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు మణికొండ శివపురి కాలనీలో కమ్యూనిటీ హాల్ భవనానికి స్థలాన్ని కేటాయించాలని ఎమ్మార్వోకి వినతి పత్రాన్ని అందజేశారు.

### ప్రభుత్వ భూములకు రక్షణ కరువు


మణికొండలో కొట్లాది రూపాయల భూములు అన్యాక్రాంతం అయ్యాయని పలు మార్లు రెవిన్యూ, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టి పట్టనట్టు వ్యవహారించారని, స్థానిక కాంగ్రేస్ నేతలు, సాయి రెడ్డి, డి.లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నిర్వహించిన రెవిన్యూ సదస్సు కార్యక్రమంలో ప్రభుత్వ భూములను పరిరక్షించాలని,అధికారులను కోరడంతో,సరైన సమాధానం చెప్పక పోయారని, పైగా నిర్లక్ష్యంగా అవహేళనగా మాట్లాడారని అన్నారు. ఒక బాధ్యతగల అధికారులు, ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ప్రభుత్వ ఆస్తులను ఎవరు కాపాడతారని ప్రశ్నించారు. తమకేమి పట్టనట్టుగా అధికారుల తీరు ఉందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు,అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి,మాజి కౌన్సిలర్ రామకృష్ణా రెడ్డి, స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# పట్టా చేయిస్తానని..

# మోసం చేసిన టీజేఎస్ అధ్యక్షులు

## నా డబ్బులు ఇప్పించండంటూ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బుగ్గారం రాయలింగు





**జగిత్యాల, జూన్ 12 (నిఘా న్యూస్):** జగిత్యాల జిల్లా జనసమితి పేరు చెప్పి, ఇష్టం వచ్చినట్టు కులం పేరుతో దుశిస్తూ, బెదిరింపులకు గురిచేస్తున్న చుక్క గంగారెడ్డి పై చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన దళితుడైన నక్క రాయలింగు జిల్లా కలెక్టర్ కు గురువారం పిర్యాదు చేశారు. భూమి పట్టా చేయిస్తున్నానని దళితుడి దగ్గర డబ్బులు తీసుకుని పట్టా చేయించక తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు, వీడిసి ఎండిసి అధ్యక్షుడు చుక్క గంగారెడి మోసం చేశాడని నక్క రాయలింగు జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నక్క రాయలింగు తెలిపిన వివరాల ప్రకారం బుగ్గారం గ్రామంలో కొంత వ్యవసాయ భూమి ఉండగా అది ధరణిలో పట్టా కాలేదు. పట్టా కోసం మా గ్రామానికి చెందిన తెలంగాణ జన సమితిపార్టీ జిల్లా అధ్యక్షుడు, చుక్క గగారెడ్డిని ఈ విషయంలో ఏదైనా సహాయం చేయగలరని అడిగాను. దానితో గంగారెడ్డి స్పందించి పట్టా కోసం 1.20 లక్షలు ఖర్చవు తాయని, ఇట్టి డబ్బులు ఆఫీసర్లకు ఖర్చవుతాయని అందులో అధికారులకు ఇవ్వాలని ముందుగా 50 వేలు ఇవ్వాలని అడుగగా అట్టి 50 వేలు ఇచ్చానని తెలిపారు.

ఆరు నెలలు గడుస్తున్నా ఎటువంటి పని కాలేదని, దాంతో నా డబ్బులు నాకు ఇవ్వాలని అడిగితే నన్ను కులం పేరుతో దూషిస్తూ ఇష్టం ఉన్నటు మాటాడు తున్నాడని కలెక్టర్‌కు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. ఇంకా ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో, ఎక్కడకెళ్ళి చెప్పుకుంటావో చెప్పుకో అని గంగారెడ్డి బెదిరిస్తున్నాడని, ఈ విషయం బుగ్గరంలో ఎవరికి చెప్పినా ఆయన జోలికి ఎవరు పోవట్లేదని, అడగడం లేదని తుదకు మీకు నా బాధ తెలియజేస్తున్నానని రాయలింగు చెప్పుకొచ్చారు. నేను ముందుకెళ్ళి అడుగుతే నన్ను కులం పేరుతో దూషిస్తున్నాడని పేర్కొన్నారు.

నేను విలేకరిని నన్ను ఎవ్వరూ ఏం చేయలేరంటూ నీ దిక్కున చోట చెప్పుకో అంటు బెదిరిస్తున్నాడనీ వాపోయారు. నాకు నలుగురు కూతుర్లు, ఆర్ధికంగా వెనకబడ్డ పరిస్థితి ఉందని, దయచేసి నా డబ్బులు ఇప్పించి ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాయలింగు కలెక్టర్‌ను కోరారు.

# యోగాంధ్ర పై పాటలు కవితల పోటీలు

### డీఈవో ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరణ
### ఎస్‌కెవిటి ఉన్నత పాఠశాలలో ప్రత్యేక సెల్
### జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు



రాజమహేంద్రవరం, జూన్ 12 (నిఘా న్యూస్) యోగాంధ్ర పై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర పై పోటీలను నిర్వహించడం జరుగుతోందని జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లా యోగాంధ్ర నోడల్ అధికారి ఎస్. చిన్న రాముడు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పోటీలలో పాల్గొనే విభాగాలలో పాటలు, కవితలు, డాక్యుమెంటేషన్ పై పోటీలను నిర్వహిస్తున్నా మన్నారు. పాటలు విభాగంలో పాల్గొనే వారికి లక్ష రూపాయల నగదు పురస్కారం, అదేవిధంగా కవితలు డాక్యుమెంటేషన్ విభాగంలో పాల్గొనే విజేతలకు 50వేల రూపాయలు చొప్పున నగదు పురస్కారం అందజేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తులు అందజేయడం కోసం జూన్ 13 వ తేదీ వరకు అవకాశం ఉందని, వొచ్చిన దరఖాస్తులను జూన్ 14 వ తేదీ న రాష్ట్ర ప్రభుత్వంకు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. యోగాంధ్ర పై పాటలు, కవితలు, డాక్యుమెంటేషన్ పై పోటీలలో పాల్గొనే ఆసక్తి కలిగిన వారు ఎం.వి.సుబ్రహ్మణ్యం. హెడ్ మాస్టర్ ఎస్‌కేవిటి ఉన్నత పాఠశాల, రాజమహేంద్రవరం వారికి జూన్ 13వ తేదీ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలలోగా అందచేయాలని పేర్కొన్నారు.

# ఏడాది పాలనపై కూటమి నేతల సంబరాలు



**బెల్లంకొండ, జూన్ 12 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో వైసీపీ విధ్వంసకపాలన అంతమై, టీడీపీ, జనసేన బీజేపీ సాధించిన విజయం ప్రజా విజయమని తెలుగుదేశం పార్టీ గుంటూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్న సాంబశివరెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఏడాది పాల న పూర్తి చేసుకున్న సందర్భంగా టీడీపీ నాయకులు గురువారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం నందు కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గుంటూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాట్లాడుతూ వైసీపీ దుష్టపాలనకు చరమగీతం పాడి, తెలుగుదేశంపార్టీకి చారిత్రకమైన అఖండమైన ప్రజాతీర్పు రావడంతో రాష్ట్ర పునర్నిర్మాణం వేగంగా ప్రారంభమైందన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన కళ్యాణ్ నేతృత్వంలో ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి స్తూ, ప్రజల ఆకాంక్షలన్నింటిని తప్పక నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి పిఎస్కే మస్తాన్ షరీఫ్, గ్రామ సర్పంచ్ జ్యోతి సముద్రం, కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామిరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు, తమ్మిశెట్టి సత్యనారాయణ, మండల అధ్యక్షులు తెల్ల మేకల లక్ష్మీనారాయణ తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా బుగ్గపల్లి పరమేష్



**రామంతాపూర్, జూన్ 12 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ విభాగం రాష్ట్ర జాయింట్ కో-ఆర్డినేటర్ బుగ్గపల్లి పరమేష్ ను రాష్ట్ర ఎస్సీ విభాగ రాష్ట్ర అధ్యక్షులు నాగరి గారి ప్రీతం నియమించారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి గురువారం బుగ్గపల్లి పరమేష్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బుగ్గపల్లి పరమేష్ మాట్లాడుతూ తనకు పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర ఎస్సీ విభాగ్య అధ్యక్షులు నాగరి గారి ప్రీతం, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, రామంతాపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ చేపట్టే కార్యక్రమాల విజయవంతానికి కృషి చేస్తానని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన పథకాలను ప్రజలకు చేరువయ్యేలా అవసరమైన కార్యక్రమాలు చేపడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్, మోహన్ రెడ్డి, సందీప్, భగవాన్, చందు తదితరులు పాల్గొన్నారు.

# టిబి ముక్తి భారత్ అభియాన్‌ను విజయవంతం చేద్దాం



### వైద్యాధికారులు సిరి చందన, రాంబాబు నాయక్,శిఖా శాంసన్

**క్రోసూర్, జూన్ 12 (నిఘా న్యూస్):** ఇది ముక్తి భారత్ అభియాన్ ప్రత్యేక క్యాంపెయిన్ ను విజయవంతం చేద్దామని పిహెచ్సి వైద్యులు సిరి చందన రాంబాబు నాయక్, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం టీబీ వ్యాధిపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. గోడ ప్రతులు ఆవిష్కరించారు. టీబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య సిబ్బంది సర్వే నిర్వహించి పొగ త్రాగు వారిని, మద్యము సేవించు వారిని, గతంలో టీబీ జబ్బు వచ్చి నయం అయిన వారిని, హెచ్ఐవి పాజిటివ్ వారిని, గర్భవతులను, షుగర్ ఉన్న వారిని, దీర్ఘకాలిక జబ్బులు ఉన్న వారిని గుర్తించి వారికి టీబీ పాజిటివ్ వచ్చిన ఎడల ఆరు నెలల చికిత్స ఉచితంగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. చికిత్స సమయంలో రోగి ఖాతాలో నెలకు 1000 చొప్పున జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని సిరి చందన మాట్లాడుతూ రెండు వారాలకు మించిన దగ్గు, రెండు వారాలకు మించిన జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం, కళ్లెలో రక్తం పడటం, ఛాతి నొప్పి ఊపిరి తీసుకోవడం ఇబ్బంది అవటం బరువు తగ్గడం ఆకలి తగ్గటం అలసట శరీరంలో కనుతులు వాపు రావడం క్షయ వ్యాధి లక్షణాలని పేర్కొన్నారు.

క్షయ వ్యాధిని కళ్ళే పరీక్ష చేయడం ద్వారా నిర్ధారించవచ్చని, సిబి నాట్, నూతన విధానాల ద్వారా టిబి పరీక్షలు చేయబడతాయని వైద్యాధికారి రాంబాబు నాయక్ అన్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడిని గాని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గానీ సచివాలయం ఆరోగ్య కార్యకర్తను గాని సంప్రదించాలి అన్నారు.

క్షయ వ్యాధి ఎక్కువగా 60 ఏళ్ల వయసు పైబడిన వారికి హెచ్ఐవి సోకిన వాళ్లకు మద్యం సేవించే వారికి పొగ త్రాగే వారికి మధుమేహం ఉన్నవారికి పోషకాహార లోపం ఉన్నవారికి ఎక్కువగా సోకుతుందని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జానీ భాష సాంబశివరావు స్టాఫ్ నర్స్ రాణి ఫార్మసిస్ట్ ఫాతిమా ల్యాబ్ టెక్నీషియన్ ప్రభాకర్ ఆరోగ్య ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల గోధాంను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి



**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 12 (నిఘా న్యూస్)** అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలోని బాటసింగారం రైతు సేవ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎరువుల గోదాంను గురువారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సహకార సంఘం చైర్మన్ చేగూరి భరత్ కుమార్, సంఘం డైరక్టర్ లు, స్థానిక నాయకులతో కలిసి ఎరువుల గోధాంను ప్రారంభించారు.

# కూటమి నేతృత్వంలో ఏడాది సంబరాలు

**అవుకు, జూన్ 12 (నిఘా న్యూస్):** అవుకు మండలంలోని



రామాపురం గ్రామంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్న శుభ సందర్భముగా గురువారం అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఎదమకంటి ఉగ్రసేనారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్యన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, రఘునాథరెడ్డి, పక్కిర గౌడ్, ఇంకా తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లె దవాఖానలో మందుల కరువు



### తక్షణం మందులు అందుబాటులో ఉంచాలని సిపిఎం డిమాండ్

**ఇల్లందు, జూన్ 12 (నిఘా న్యూస్):** ఇల్లందు ప్రభుత్వ హాస్పిటల్లో పి. హెచ్. సి. సబ్ సెంటర్ లలో పూర్తిస్థాయిలో మందులు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇల్లెందు డిసి హెచ్ లో షుగర్ వ్యాధిగ్రస్తులకు ఇవ్వాల్సిన ఇన్సులిన్ మెడిసిన్ నెలలు గడుస్తున్నా అందుబాటులో లేక పోవడం శోచనీయం అన్నారు. అలాగే ప్రాథమిక వైద్యశాల సబ్ సెంటర్లలో మందులు కూడా పంపిణీ చేయడంలో వైద్యశాఖ అధికారులు జాప్యం వహిస్తున్నారని. తక్షణమే వైద్య శాఖ అధికారులు స్పందించి ఇన్సులిన్ మెడిసిన్ తో పాటు సబ్ సెంటర్లలో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని సిపిఎం ఇల్లందు మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ డిమాండ్ చేశారు. గురువారం ప్రభుత్వ వైద్యశాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోగులకు ఇవ్వాల్సిన మందుల పంపిణి పైన హాస్పటల్ ను సందర్శించి ప్రభుత్వ నుండి వస్తున్న మందుల పంపిణీ పైన రోగులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇవ్వాల్సిన ఇన్సులిన్ అందుబాటులో లేక పోవడం వలన వారు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ఈ విషయంపై స్థానిక వైద్యులకి సమాచారం ఇవ్వడం జరిగింది. వర్షాకాల సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో పల్లె దవాఖానాలకి సబ్ సెంటర్ లకి అన్ని రకాల వ్యాధులకు మందులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ మందులు అందుబాటులో లేక ప్రజలు ప్రైవేటు వైద్యశాలలకు వెళుతున్నారని తక్షణమే అధికారులు స్పందించి మందులను పంపిణీ చేయాలని లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ,మన్నెం మోహన్ రావు, మాదారపు వెంకటేశ్వర్లు, కోడెం బోస్, వజ్జా సురేష్ లు ఉన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



**మహేశ్వరం, జూన్ 12(నిఘా న్యూస్):** పారిశుద్ధ కార్మికులు తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకూడదని చిన్నపాటి అనారోగ్యం సమస్య వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని జల్పల్లి మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్రావ్ అన్నారు. ముఖ్యమంత్రి జూన్2 నుండి సెప్టెంబర్ 10 వరకు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినటువంటి 100 రోజుల యాక్షన్ ప్లాన్లో బాగంగా జల్ పల్లి పారిశుధ్య కార్మికులకు, డ్రైవర్లకు, శానిటరీ జవాన్ లకు, ఎలక్ట్రీషియన్, వాటర్మెన్ మున్సిపల్ సిబ్బంది కోసం బాలాపూర్ పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ (వైద్యులు, ఆశావర్కర్లు) వారి ద్వారా జల్ పల్లి మున్సిపల్ అవరణలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. మహిళా పారిశుధ్య కార్మికులకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు కూడా చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నేడు మనం తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు, కాలనీ బస్సులలో పారిశుద్ధ్యం చేస్తున్న క్రమంలో అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం వద్దని, ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్య రక్షణ కోసం పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. నిత్యం పని ఒత్తిడితో ఉండే కార్మికులు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉంటారని, అలా ఉండకుండా చిన్నపాటి అనారోగ్య సమస్యలు వచ్చినా వైద్యులను సంప్రదించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

కలం నిఘా
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న కలం నిఘా తెలుగు దినపత్రికకు విలేకరులు కావలెను,
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లా వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు,నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు,మండలాల వారీగా విలేకరులు కావలెను
కలం నిఘా తెలుగు దినపత్రిక
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెబరుకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
7386458408

# నక్సలిజాన్ని కాదు పేదరికాన్ని నిర్మూలించండి : సిపిఎం



మోత్కూరు, జూన్ 12 (నిఘా న్యూస్): దేశంలో నక్సలిజాన్ని నిర్మూలిస్తామని డెడ్ లైన్ పెట్టిన మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దేశంలో పేదరికం లేకుండా చేస్తామని డెడ్ లైన్ పెట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మోత్కూర్‌లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గత పదేండ్ల పాలనలో కోటీశ్వరులు శత కోటీశ్వరులుగా మారితే, దేశంలో నిరుద్యోగం, పేదరికం, ఆకలి, దరిద్రం పెరిగిందని అన్నారు. కార్పొరేట్లు, పెట్టుబడి దారుల అప్పులు కోట్లలో మాఫీచేసి వారికి రాయితీలు కల్పిస్తూ, పేద ప్రజలపై జిఎస్టి పేరుతో పన్నులు వేసి పేదలను మరింత పేదరికంలోకి నెట్టిందని విమర్శించారు. దేశంలో అసమానతలు పేదరికం పెరిగితేనే ప్రజల నుండి తిరుగుబాటు వస్తుందనే విషయాన్ని బీజేపీ ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో అతి పెద్ద న్యాయ వ్యవస్థ ఉండగా ఆపరేషన్ అంటూ ఎన్‌కౌంటర్ల పేరుతో మావోయిస్టులపై సాగిస్తున్న మారణహోమాన్ని ఆపి, వారితో శాంతియుత చర్చలు జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య తదితరులు ఉన్నారు.

# ప్రైవేటు పాఠశాలల అబద్ధపు ప్రచారం

- మోసపోతున్న తల్లిదండ్రులు విద్యార్థులు
- విద్యాశాఖలో పట్టించుకోని లంచావతారాలు
- ఇంగ్లీష్ పేర్లతో బోల్తా కొట్టిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు
- అర్హత లేని ఉపాధ్యాయులతో బోధన
- సదరు యాజమాన్యాలపై చర్యలకు డిమాండ్




అంబర్‌పేట, జూన్ 12 (నిఘా న్యూస్): అంబర్ పేట మండల పరిధిలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇంటర్నేషనల్, టెక్నో, గ్లోబల్, వరల్డ్ తదితర పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా సదరు పాఠశాలల యాజమాన్యాలు తమ పాఠశాల బోర్డులకు విదేశీ పేర్లు తగిలించి సెంట్రల్ సిలబస్ అంటూ తల్లిదండ్రులను బోల్తా కొట్టిస్తున్నాయి. సీబీఎస్ఈ, ఐసిఐసి అనుమతి లేకున్నప్పటికీ యాజమాన్యాలు పాఠశాలలకు ఆయా పేర్లు పెట్టి మోసాలకు పాల్పడుతున్నాయి. ఆయా పాఠశాలల్లో సీబీఎస్ఈ కోర్స్ అనుమతి లేనప్పటికీ ఉన్నట్లు ప్రచారం చేసుకుంటున్నాయి. దీంతో తమ పిల్లలను ఇంగ్లీష్ స్కూల్లో చేర్పిస్తున్నామనుకుంటూ తల్లిదండ్రులు మోసపోతున్నారు. కనీసం ఆయా స్కూల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు లేనప్పటికీ యాజమాన్యాలు మాత్రం కలర్ ఫుల్ పాంప్లెంట్లు, బోర్డులు వేసి తల్లిదండ్రులను తమ వైపు ఆకర్షిస్తు న్నాయి. దీంతో ఆయా పాఠశాలలకు ప్రభుత్వ అనుమతులు లేవని, ఇంగ్లీష్ పేర్లతో తమను బోల్తా కొట్టిస్తున్నాయని తెలియక తల్లిదండ్రులు తమ పిల్లలను అక్కడ చేర్పిస్తున్నారు. తీరా రెండు నెలలు గడిచిన తర్వాత అసలు విషయం తెలిసి తల్లిదండ్రులు లబోదిబో మంటున్నారు. ప్రస్తుతం గోల్నాక జిందా తిలస్మాత్ రోడ్డులోని కేమ్ బ్రిడ్జి స్కూల్ యజమాన్యం అనుమతులు లేనప్పటికీ నిబంధన విరుద్ధంగా తమ పాఠశాల బోర్డులో ఇంటర్నేషనల్ అని రాయించిందని పలువురు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా అంబర్ పేట అలీ కేఫ్, బాపు నగర్, అహ్మద్ నగర్ తదితర ప్రాంతాల్లోని కొన్ని పాఠశాల యజమాన్యాలు ఇంగ్లీష్ పేర్లతో తల్లిదండ్రులను మోసం చేస్తున్నా యని వారు అంటున్నారు. ఈ విషయమై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు.

# నేను మాజీ నక్సలైట్‌ను నన్నెవరేం చేయలేరు

**దేశాయిపేటలో రెండు కోట్ల మున్సిపల్ స్థలం కబ్జా**

**కళ్లు మూసుకున్న టౌన్ ప్లాన్ అధికారులు**

**బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్**



వరంగల్, జూన్12 (నిఘా న్యూస్): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ దేశాయిపేట్‌కు చెందిన ప్రభుత్వ భూమి గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సామాజిక కార్యక్రమాలకు శ్రీకారం వినియోగించేందుకు ఈ ప్రాంతానికి చెందిన పెండ్యాల మోహన్ రావు మధుసూదన్ రావు సోదరులు దేశాయిపేట పోచమ్మ గుడికి ఆనుకొని ఉన్న 326 సర్వే నెంబర్ గల సుమారు 20 గుంటల స్థలాన్ని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు విరాళంగా ఇచ్చినారు. ప్రస్తుతం అట్టి భూమి రెండు కోట్ల రూపాయల విలువ చేస్తుంది ఆ స్థలాన్ని పొగాకు రామకృష్ణ కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేస్తున్నాడు ప్రభుత్వం ఆయనకు 308 సర్వేనెంబర్‌లో గల 66 గజముల స్థలం కేటాయించగా అట్టి స్థలం ఇదేనని ప్రముఖ రాజకీయ నాయకుల అండదండలు నాకు ఉన్నాయని స్థానికులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇట్టి విషయంపై బహుజన సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా నాయకులు ప్రజా పాలనలో ఏప్రిల్ నెలలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణికి, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఇప్పటివరకు కబ్జాదారుపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంలో మర్మం ఏంటి. కబ్జాదారుడు 60గజాల పట్టా చూపెడుతూ 320 గజాలు కబ్జా చేస్తూ. నేను మాజీ నక్సలైట్ నన్ను ఎవ్వరూ ఏం చేయలేరు అంటూ మాట్లాడుతున్నారు, అంటే కబ్జాదారుని వెనుక రాజకీయ నాయకులు ఎవరున్నారు. వరంగల్ తూర్పులో కబ్జాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హెచ్చరించారు.

# మెట్టుగూడలో బడిబాట



మెట్టుగూడ, జూన్ 12 (నిఘా న్యూస్): మెట్టుగూడలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో కార్పొరేటర్ రాసురి సునీత పాల్గొన్నారు. దూద్ బౌలి మెట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో యూనిఫామ్ తో పాటు పుస్తకాలు అందజేశారు. అనంతరం పిల్లలకు సెలవు దినాలు అయిపోవడంతో పిల్లలు శ్రద్ధతో చక్కగా చదువు పై దృష్టి పెట్టాలని బడికి ఎగనామలు పెట్టకుండా రోజు మీ వంతు బాధ్యతగా బడికి రావాలని అలాగే తోటి మిత్రులను బడికి తీసుకొని రావాలని కోరుతూ బడి బాట కార్యక్రమంలో పాఠశాల టీచర్లతో పాటు పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆలయ భూములు కబ్జా చేస్తే పీడీ యాక్ట్ తప్పదు

- బోడుప్పల్లో కబ్జా భూములను పరిశీలించిన మంత్రి కొండా సురేఖ
- నిమిషాంబిక దేవాలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకోవాలని విజ్ఞప్తి
- భక్తులు సమర్పించిన లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని ఆరోపణలు



బోడుప్పల్, జూన్ 12 (నిఘా న్యూస్): రాష్ట్రంలో దేవాదాయ శాఖకు సంబంధించిన భూమిని కబ్జా కాకుండా చూస్తామని దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్లలో దేవాదాయశాఖ భూమి అన్యక్రాంతం అవుతున్నదని ఫిర్యాదు చేయడంతో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొండ సురేఖ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 33/8లో 10.35 ఎకరాలు, 33/9 లో 13 ఎకరాలు, 33/10 లో 6.23 ఎకరాల చొప్పున మొత్తం 30.28 ఎకరాల భూమిని 1968 లో టీఎల్పీ చారిటబుల్ ట్రస్ట్ కు భూ పట్టదారులైన తోటకూర ఎల్లయ్య యాదవ్, రామయ్య చౌదరి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారు. అనంతరం సీలింగ్ యాక్ట్ నిబంధనల మేరకు సదరు భూమిని 1976సంవత్సరంలో దేవాదాయ శాఖకు అప్పగించారని తెలిపారు. దేవాదాయ శాఖ భూములు కబ్జాకు పాల్పడిన వారెవరైనా సరే వదిలే ప్రసక్తే లేదని కబ్జా అయిన భూములను స్వాధీనం చేసుకొని కబ్జా దారులపై పీడీ యాక్ట్ పేడుతామని హెచ్చరించారు. మంత్రి వెంట పర్యటించిన వారిలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కీసర అర్డీవో ఉపేందర్ రెడ్డి, మేడిపల్లి తహసీల్దారు హసీనా, దేవాదాయ శాఖ సర్వేయర్లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాగా బోడుప్పల్ లోని నిమిషాంబిక దేవాలయంలో భక్తులు కానుకగా సమర్పించిన లక్షలాది రూపాయలు అక్రమ మార్గం పడుతున్నాయని భక్తులు ఆందోళన వ్యక్తపరిచారు. ఈ దేవాలయాన్ని వెంటనే దేవదాయ శాఖ పరిధిలోకి తీసుకొని భక్తులకు సౌకర్యాలు కల్పించాలని మంత్రి కొండ సురేఖకు విజ్ఞప్తి చేశారు.

# డ్వాక్రా గ్రూప్ సమస్యను రాజకీయం చేయొద్దు

**పోలేరమ్మ గ్రూప్ సభ్యులు ఆవేదన**



బెల్లంకొండ, జూన్ 12 (నిఘా న్యూస్): గ్రూపులో నెలకొని ఉన్న కొద్దిపాటి సమస్యలను కొంతమంది రాజకీయం చేస్తున్నారని. మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన పోలేరమ్మ డ్వాక్రా మహిళా పొదుపు సంఘం సభ్యులు గురువారం తీవ్ర ఆగ్రహం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి పోలేరమ్మ గ్రూపు సభ్యులుగా ఆర్గనైజర్ గా ఉన్న వల్లపు శ్రీలక్ష్మి సభ్యుల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ తీసుకున్న అప్పు జమ చేయకపోవడం. సకాలంలో తీసుకున్నప్పుడు చెల్లించకపోవడం. ఇలాంటి సమస్యలు పునరావృత మవుతున్నాయని. రెండు మూడుసార్లు గ్రూప్ సభ్యులందరం కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యలు కాకూడదని మాట్లాడుకోవడం జరిగిందని అయినప్పటికీ అదే సమస్యలు మళ్లీ గ్రూపులో పునరావృతం చేస్తూ సభ్యుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం దారుణంగా భావించాము. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకుంటుందని దీని కోసమే కొత్తగా డబ్బులు తీసుకునే సమయంలో ఈ సమస్యలు మళ్లీ రిపీట్ కాకుండా ఉండటం కోసం గ్రూపులోని తొమ్మిది మంది సభ్యులు. వల్లిపు శ్రీలక్ష్మిని తొలగించి, గ్రూప్ లో ఎలాంటి సమస్యలు కాకుండా ఉండటం కోసం అందరి అభిప్రాయం మేరకు గ్రూపులో మరో ముగ్గురిని కొత్త వ్యక్తులను జాయిన్ చేసుకోవడం జరిగింది. ఇదంతా గ్రూప్ సభ్యుల అభిప్రాయం మేరకు నిర్ణయం జరిగింది. గ్రూపులో ఏ ఒక్కరు డబ్బులు కట్టకపోయినా మిగిలిన తొమ్మిది మంది సభ్యులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. దీనిలో దృష్టిలో ఉంచుకొని. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉండటం కోసం నిర్లక్ష్యం వహిస్తున్న కొంతమందిని తొలగించడం జరిగింది. దీనిలో భాగంగానే వల్లపు లక్ష్మి మరో ముగ్గురిని కూడా తొలగించి మరో ముగ్గురుని కొత్త వ్యక్తులను ఈ గ్రూపులో జాయిన్ చేసుకోవడం జరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకొని ఉద్దేశపూర్వకంగా తొలగించామని గ్రూపుపై దుష్ప్రచారం చేయడం సబబు కాదని సభ్యులు వాపోయారు. గ్రూపు నిర్ణయాలలో ఏపిఎం గానీ యానిమేటర్ గాని సిసిగానీ ఎలాంటి సంబంధం లేదు. గ్రూపులో లావాదేవి లైన లాభనష్టాలైనా పూర్తి బాధ్యత వహించాల్సింది. గ్రూపులను సభ్యులందరూ కాబట్టి గ్రూపులో సభ్యులందరూ ఐక్యమత్యంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని కాబట్టి గ్రూప్ సమస్యను ఎవరు రాజకీయం చేయొద్దని గ్రూప్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్గనైజర్ తమ్మిశెట్టి తులసి ట్రెజరీ. టి ఈశ్వరమ్మ. వి తిరుపతమ్మ కే గణేష్ వారి బి సామ్రాజ్యం ఓ భాగ్యలక్ష్మి మస్తానమ్మ జి వెంకట నాగమ్మ ఈ వెంకటలక్ష్మి. ఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణ పథకాలను కాయం చేసుకున్న ఆయు కుమార్, చౌన్‌కర్

**హుస్సేన్‌సాగర్‌లో జరుగుతున్న మాన్‌సూన్ రెగట్టా చాంపియన్‌షిప్**

హైదరాబాద్, జూన్ 12 (నిఘా న్యూస్): హుస్సేన్‌సాగర్ లేక్‌లో జరుగుతున్న మాన్‌సూన్ రెగట్టా చాంపియన్‌షిప్ గ్రీన్ ఫ్లీట్ విభాగంలో ఆయు కుమార్, సాక్షి చౌన్‌కర్ దూసుకెళ్తున్నారు. తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్ దత్తత తీసుకున్న హర్యానాకు చెందిన ఈ ఇద్దరు సెయిలర్లు స్వర్ణ పతకాలను దాదాపు ఖాయం చేసుకున్నారు. ఆయు కుమార్ బాలుర విభాగంలో అగ్రస్థానంలో నిలవగా, బాలికల విభాగంలో సాక్షి మొదటి స్థానంలో ఉంది. ప్రతికూల వాతావరణం నేపథ్యంలో ప్రిన్సిపల్ రేస్ ఆఫీసర్ చతుర్వేది గురువారం ఉదయం సెషన్‌లో అతి కష్టం మీద ఒక్కో రేసును మాత్రమే నిర్వహించగలి గారు. అయితే, ఈ రేసు తర్వాత ఒక్కసారిగా నిరసనలు రావడంతో అండర్–19 29ఇఆర్ విభాగంలో అగ్రస్థానంలో ఉన్న తంగై, దివాకర్ లపై జ్యూరీ అనర్హత వేటు వేసింది. మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్‌లో తనుజ–శ్రవణ్ జోడీ తమ విజయ పరంపరను కొనసాగించింది. బాలికల విభాగంలో జరిగిన ఏకైక రేసులో ఆలియా సబ్రీన్, అండర్–18 లేజర్ విభాగంలో శరణ్య యాదవ్ విజయం సాధించి అగ్రస్థానంలో నిలిచారు. సాయంత్రం పోటీలు పూర్తిగా రద్దయ్యాయి.

# ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల వ్యాపారం

**విద్యాశాఖ అధికారులకు భాగస్వామ్యం**

**న్యాయవాది దేవరుప్పల శ్రీకాంత్**




అంబర్‌పేట, జూన్12 (నిఘా న్యూస్): అంబర్ పేట నియోజకవర్గంలో ఎలాంటి అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని న్యాయవాది దేవరుప్పల శ్రీకాంత్ గురువారం హిమాయత్ నగర్ డిప్యూటీ డిఈఓ అస్రా ఫాతిమాను కలిసి ఫిర్యాదు చేశారు. అదేవిధంగా చదువు పేరుతో పుస్తకాల వ్యాపారం చేస్తూ భారీగా డబ్బులు దండుకుంటున్న పాఠశాలల యాజమాన్యాలపై కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు. పాఠశాలల్లో విద్యను వ్యాపారం చేయరాదని నిబంధనలు ఉన్న మౌనం వహిస్తున్న అధికారులపై ఆయన అనుమానం వ్యక్తపరిచారు. పుస్తకాలు యూనిఫామ్ టై బెల్టుల పేరుతో భారీగా దోపిడీ చేస్తున్న ప్రైవేటు పాఠశాలల పై కఠిన చర్యలకు సిద్ధం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సూరజ్ కుమార్, న్యాయ విద్యార్థి సేన అధ్యక్షులు హర్షద్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కలప మట్టి మాఫియాపై కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ హెచ్చరిక**



మనోహరాబాద్, జూన్ 12 (నిఘా న్యూస్): అక్రమ కలప, అక్రమ మట్టి మాఫియా దారులు రాత్రనకా పగలనకా అక్రమంగా తరలిస్తున్నారని దీనిపైన ఏ విధమైన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ ను విలేకరులు ప్రశ్నించారు. గురువారం మనోహరాబాద్ లో జిల్లా కలెక్టర్ పర్యటించిన సందర్భంగా విలేకరులు ఆయనను పలు విధాలుగా ప్రశ్నించారు. విలేకరులు అడిగిన ప్రశ్నకు జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ అక్రమంగా అడవి నుండి కలపగాని, ప్రభుత్వ స్థలాల నుండి ఎర్రమట్టి కానీ, ఇతరత్రా అక్రమ వ్యాపారులు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని సంబంధిత అధికారులు అక్రమ కలప, మట్టి వ్యాపారాలపై చర్యలు తీసుకోకపోతే వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందులో ఫారెస్ట్ అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు ఉన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం

- సన్న,చిన్న కారు రైతుల ప్రయోజనాల కోసం కొత్త వ్యూహాలు అమలు చేయాలి
- విశ్వవిద్యాలయాల ఖాళీలను భర్తీ చేసేందుకు కృషి
- 61వ వ్యవస్థాపక దినోత్సవంలో ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం



రాజేంద్రనగర్, జూన్ 12(నిఘా న్యూస్): సన్న,చిన్న కారు రైతుల ప్రయోజనాల కోసం వ్యవసాయ విశ్వవిద్యాలయం కొత్త వ్యూహాలు అమలు చేయాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం 61వ వ్యవస్థాపక దినోత్సవం గురువారం రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అద్భుతమైన వారసత్వం - భవిష్యత్తు సవాళ్లు అన్న అంశంపై ప్రసంగించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశ ఆహార అవసరాలు తీర్చే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ వ్యవసాయ విశ్వ విద్యాలయాలు ఏర్పడ్డాయని, అందులో భాగంగానే హైదరాబాద్ లోనూ 1964లో వ్యవసాయ విశ్వవిద్యా లయం ఏర్పాటయ్యిందన్నారు. ఆ విశ్వవిద్యాలయం రూపొందించిన ఎన్నో వంగడాలు దేశ వ్యాప్తంగా ఆదరణ పొందాయన్నారు. దేశంలో అమలు చేసిన భూ సంస్కరణలు, హరిత విప్లవాలు సత్ఫలితాలు ఇచ్చినప్పటికీ కొన్ని అసమానతలకి కారణం అయ్యా యని వివరించారు. తెలంగాణలోనూ రైతాంగం తీవ్ర దుర్భర పరిస్థితుల్ని ఎదుర్కొన్నదని చివరకు ఆత్మహత్య లకు పాల్పడే దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పుడు ప్రత్యేక తెలంగాణ సహకారం అయిందని కాబట్టి సన్న,చిన్నకారు రైతాంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన విశ్వవిద్యాలయానికి సూచించారు. రైతులకి ఉత్పత్తి వ్యయం పెరిగి పోతుండడంతో పాటు తమ పంటలకి సరైన గిట్టుబాటు ధరలు లభించడం లేదన్నారు. దానితోపాటు వాతావరణ మార్పుల వల్ల రైతాంగం కొత్త సవాళ్లు ఎదుర్కొంటుం దన్నారు. ఈ నేపథ్యంలో సన్న, చిన్నకారు రైతాంగానికి ప్రయోజన కరమైన నూతన వ్యూహాల్ని అనుసరించాలని, విశ్వవిద్యా లయం తమ పాత్రని పునర్ నిర్వచించుకోవాలని సూచించారు.



వ్యవసాయ విశ్వవిద్యాలయం సహా అన్ని విశ్వ విద్యాలయాలల్లోనూ పెద్ద ఎత్తున ఖాళీలు ఉన్నాయని ప్రస్తుత ప్రభుత్వం వాటిని భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటుందన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ మధ్య నిర్వహిస్తున్న 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని కోదండరాం అభినందించారు. భవి ష్యత్తులోనూ ఇటువంటివి కొనసాగించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అగ్రి వర్సిటీ ఉపకులపతి ఆల్దాస్ జానయ్య, విశ్వవిద్యాలయ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com